విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

మంగళవారం 27 ఫిబ్రవరి 2024   8 పేజీలు

సమస్యలు వదిలి...

- ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పర్యటనలు
- వెంటాడుతున్న తాగునీటి సమస్య
- పెరుగుతున్న భూకబ్జాలు
- నిబంధనలకు విరుద్ధంగా కట్టడాలు, మామూళ్ల మత్తులో అధికారులు

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : ప్రజలచేత ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులు వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ఎన్నికల పర్యటనలో మునిగితేలుతున్న ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం వారు కూడా ఎన్నికల ప్రచారంలో నిమగ్నమయ్యారు. దీంతో ప్రజా సమస్యలను పట్టించుకునే నాధుడే కరువయ్యారు. జిల్లాలో తాగునీటి సమస్య వెంటాడుతుంది. రైతులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పరిపాలన వ్యవస్థ గాడితప్పింది. ఒంగోలు కార్పొరేషన్‌తో పాటు పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా కట్టడాలు జరుగుతున్నాయి. మార్కాపురం, ఒంగోలు, కనిగిరి నియోజకవర్గాల్లో రోజురోజుకు భూ కబ్జాలు పెరుగుతున్నాయి. వీటిపై దృష్టి పెట్టని ప్రజా ప్రతినిధులు ఎన్నికల మూడ్‌లోకి వెళ్లిపోగా అధికారులు మామూళ్లకు అలవాటు పడి ప్రజా సమస్యలపై పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారు. దీంతో జిల్లాలో పాలన వ్యవస్థ గాడితప్పింది. దీంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సార్వత్రిక ఎన్నికలకు ఎన్నికల నోటిఫికేషన్ మార్చి నెలాఖరుకు వచ్చే అవకాశం ఉంది. అయితే గత రెండు నెలల నుంచి అధికార పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు, ప్రతిపక్షానికి చెందిన ఇన్‌ఛార్జిలు ప్రజా సమస్యలను పూర్తిగా మిగతా 2 లో ...

ఎన్నికల విధులు సమర్ధవంతంగా నిర్వహించాలి

- కలెక్టర్ రంజిత్ భాష

విశాలాంధ్ర - బాపట్ల : రానున్న సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రక్రియపై ఎన్నికల అధికారులు పూర్తి అవగాహన కలిగి సమర్థవంతంగా పోలింగ్ విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రంజిత్ భాష తెలిపారు.బాపట్ల వ్యవసాయ కళాశాల ఆడిటోరియంలో సోమవారం ఎన్నికలకు సంబంధించిన పలు అంశాలపై ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు, సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు,నోడల్ అధికారులకు,ఎఫ్ఎస్టీ,వీఎస్టీ,వివిటి సిబ్బందికి జరిగిన శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి పొరపాట్లు లేకుండా ముందుగానే అవగాహన చేసుకుని పొరపాట్లు జరగకుండా చూడడమే ఎన్నికల పోలింగ్ విధులలో అతి ప్రధానమైన బాధ్యతగా భావించాలన్నారు.రాజ్యాంగం ప్రసాదించిన ఓటుహక్కును అర్హులైన ప్రతి ఒక్కరు వినియోగించుకునే విధంగా లోటుపాట్లు లేకుండా పోలింగ్ విధులకు సిద్ధం కావాలని సూచించారు.ఈవీఎంల సీలింగ్ నుంచి మాక్ పోలింగ్ వరకు గత ఎన్నికల కంటే ఇప్పుడు చాలా మార్పులు వచ్చాయని వీటిని క్షుణ్ణంగా అర్థం చేసుకోవాలని చెప్పారు.ఈ శిక్షణ ఎంతగానో మిగతా 2 లో ...

కనిగిరిలో పోటీకి సీపీఐ సిద్ధం

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి సార్వత్రిక ఎన్నికల్లో సీపీఐ పోటీకి సిద్ధమని.. కాంగ్రెస్, వామపక్షాల పొత్తులో భాగంగా ఇండియా కూటమి తరపున సీపీఐ పోటీ చేస్తుందని జిల్లా సీపీఐ కార్యదర్శి ఎం ఎల్ నారాయణ అన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను రాబోయే ఎన్నికల్లో గద్దె దింపేందుకు సీపీఐ, ఇండియా కూటమికి మద్దతు తెలుపుతుందని దేశవ్యాప్తంగా బిజెపిని ఓడించేందుకు సెక్యులర్ పార్టీలన్నీ ఏకమై ముందుకు సహకారం సాగాలని పిలుపునిచ్చారు. ఆదివారం కనిగిరి దర్శి చెంచయ్య భవన్ లో సీపీఐ కనిగిరి నియోజకవర్గం కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అరాచక పాలన సాగిస్తున్నారని, మోడీకి భయపడి ప్రత్యేక హోదా అడగకుండా వెనుకబడిన జిల్లాల అభివృద్ధి పట్టకుండా.. గంగవరం, కృష్ణపట్నం పోర్టులతోపాటు విశాఖ ఉక్కు పరిశ్రమను ఆదాని అంబానీలకు కట్టబెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం మిగతా 2 లో ...

3న జిల్లాకు సీఎం జగన్ రాక

- పిచ్చికలగుడిపాడు లో సిద్ధం సభ
- సభాస్థలి పార్కింగ్ ప్రదేశాలు పరిశీలించిన ఎస్పీ వకుల్‌జిందాల్

మిగతా 2 లో ...

అభివృద్ధిపథంలో చీరాల రైల్వే స్టేషన్

విశాలాంధ్ర - చీరాల రూరల్ : కేంద్ర ప్రభుత్వం వికసిత భారత్ వికసిత రైల్వేలో భాగంగా అమృత్ భారత్ స్టేషన్‌గా చీరాలను ఎంపిక చేసి అభివృద్ధి చేసింది.దీనిని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ పద్ధతిలో ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ పోతుల సునీత మిగతా 2 లో ...

మోదీని గద్దె దించుతాం

- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకుల హెచ్చరిక

విశాలాంధ్ర-కనిగిరి : రైతులకు ఇచ్చిన హామీల మేరకు షరతులు లేకుండా డిమాండ్ల సాధనకు మోడీ కృషి చేయాలని లేకుంటే ప్రధానమంత్రి మోడీని గద్దె దించుతామని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు హెచ్చరించారు. ఢిల్లీలో రైతులపై జరుగుతున్న దమనకాండకు నిరసనగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ జరిగింది. ఏఐటియుసి, సిఐటియు ఆధ్వర్యంలో రైతులు, కార్మికులు కనిగిరి ఆర్టీసీ డిపో నుంచి కనిగిరి పురవీధుల్లో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ యాసిన్, బికేఎంయు జిల్లా కార్యదర్శి జిపి రామారావు, సిఐటియు నాయకులు జిల్లా పీసీ కేశవరావు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం రైతులు పండించిన పంటకు మద్దతు ధర ఇవ్వకుండా రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, మూడు నల్ల చట్టాలతో రైతుల వెన్ను విరిసిన మోడీ రైతాంగం నష్టపోయే విధంగా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటుందని విమర్శించారు. ఏఐటియుసి కనిగిరి నియోజకవర్గం అధ్యక్షుడు గుజ్జుల బాలిరెడ్డి , ఖాసీం వలి, పుట్టా సుబ్బారావు, పవన్ కళ్యాణ్, అంజి ,రాము, కనిగిరి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

విశాలాంధ్ర దినపత్రికకు బాపట్ల జిల్లాలో దిగువ పేర్కొన్న మండలాల్లో పనిచేయుటకు విలేకరులు కావలెను.

ఇంటర్మీడియెట్ చదివి తెలుగు భాషా పరిజ్ఞానం కలిగి సామాజిక, రాజకీయ అంశాలపై అవగాహన ఉన్న వ్యక్తులు అర్హులు.

పనిచేయవలసిన మండలాలు : అమర్తలూరు, భట్టిప్రోలు, చిన్నగంజాం, ఇంకొల్లు, జె.పంగులూరు, కొరిశపాడు, నగరం, సంతమాగులూరు, చుండూరు

గమనిక : ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 9618198627

విశాలాంధ్ర కార్యాలయం,
సిబిజెడ్ చర్చి వెనుక, శృంగారపురం, బాపట్ల

కనిగిరిలో పోటీకి సీపీఐ సిద్ధం

మొదటి పేజీ తరువాయి

చేశారు. పార్లమెంట్లో బిజెపి ప్రవేశపెట్టిన బిల్లులకు వైసిపి సంపూర్ణ మద్దతు తెలిపి మోదీపై ప్రేమను జగన్ ఢిల్లీలో రైతుల చేసే ఉద్యమాన్ని బిజెపి ప్రభుత్వం ఉక్కుపాదంతో అణిచివేస్తుంటే రాష్ట్రంలోని అధికార , ప్రధాన ప్రతిపక్షాలు ఖండించకపోగా తమ భుజాలపై బీజేపీని మోయటం సిగ్గుచేటువంటి విమర్శించారు.రాష్ట్రంలో కార్మిక, నిరుద్యోగ, ఉద్యోగ, రైతు, ప్రజా వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్న వైసిపిని ఓడిస్తామన్నారు. ఏడు జాబితాలో ఇన్చార్జిలను ప్రకటించిన వైసిపి ... వాటిలో ఇంకా మార్పులు చేర్పులు ఉంటాయని వైవి సుబ్బారెడ్డి చేసిన వ్యాఖ్యలు పార్టీ ఇన్చార్జిలోనూ గందరగోళంలోకి నెట్టేయన్నారు. అందులో భాగంగా కనిగిరి ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్ అడ్రస్ గల్లంతయిందని.. ఎద్దేవా చేశారు. ప్రజా సమస్యలు పరిష్కరించకపోతే పాలకులకు ఇదే గతి పడుతుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై రవీంద్రబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ యాసిన్, సయ్యద్ మౌలాలి మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గం లోని సమస్యలను అజెండాగా చేసుకుని సిపిఐ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ప్రజల పక్షాన నిలుస్తుంది అన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ అహర్నిశలు పోరాడుతుందన్నారు. రాష్ట్రా అభివృద్ధిని అధోగతి పట్టించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి పాలించే అర్హత లేదన్నారు. ప్రజా సమస్యలతో పాటు నిరుద్యోగ ఉద్యోగుల రైతుల కార్మికుల కర్షకుల పరిష్కారం చేయకుండా ఉద్యమాలను అణగదొక్కిన జగన్ నియంతలాగా వ్యవహరించాలన్నారు. రాష్ట్రంలో నిత్యవసర వస్తువుల ధరలు, విద్యుత్ పెట్రోల్ డీజిల్ ధరలు పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీని ఇండియా కూటమి సాయంతో ఓడిస్తామని ప్రతినబూనారు. ఈ కార్యక్రమంలో కనిగిరి నియోజకవర్గ సిపిఐ కౌన్సిల్ సభ్యులు పోతల ప్రభాకర్, జిపి రామారావు, రఘునాథరెడ్డి, పాలపర్తి మస్తానావు, సుబ్బారావు, ఆకుల మోహన్ రావు, ఎస్ కే వై పెద్ద మస్తాన్, రాగి ఏసు, బ్యంగి సుబ్రహ్మణ్యం, సయ్యద్ మౌలాలి, గుజ్జుల బాలిరెడ్డి,అన్వర్లు, మీరావలి, తిరుపాలు, జడ బాలకోటయ్య, డిహెచ్పిఎస్ జిల్లా కార్యదర్శి పందిటి మోహన్, పవన్ కళ్యాణ్, ఖాసిం వలి, సుబ్బారావు, జిపి గాయత్రి పాల్గొన్నారు.

సమస్యలు వదిలి...

మొదటి పేజీ తరువాయి

గాలికొదిలేశారు. వచ్చే ఎన్నికల్లో టిక్కెట్లు సాధించుకునేందుకు పెట్టిన దృష్టి ప్రజా సమస్యలపై పెట్టకపోవడం విచారకరం. అధికార పార్టీ వైసీపీ, ప్రతిపక్షమైన టీడీపీ నేతలు ఇద్దరు అలాగే ఉన్నారు. పార్టీ అధినాయకత్వం నుంచి ఎమ్మెల్యే టిక్కెట్లు పొందడం, ఆ తరువాత గెలుపే లక్ష్యంగా నియోజకవర్గాలకు పరిమితం కావడం, ప్రజా సమస్యలను వదిలేసి వచ్చే ఎన్నికల్లో ఓట్లు రాబట్టుకునేందుకు దృష్టి సారించారు. కులాలు, మతాల వారీగా సమావేశాలు ఏర్పాటు చేసి నాయకులకు, కార్యకర్తలకు విందులు ఇస్తూ వినోదాలు చేస్తున్నారు. ఫలితంగా అధికార యంత్రాంగం కూడా వారిపై ఎలాంటి ఒత్తిళ్లు లేకపోవడంతో వారిష్టమొచ్చినట్లు వ్యవహరిస్తున్నారు. ఎక్కడ చూసినా భూ కబ్జాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. పట్టణ ప్రాంతాల్లో అక్రమ భవన నిర్మాణాలు పెరుగుతున్నాయి. అధికారులకు తులమో ఫలమో అప్పచెప్పి ఇష్టానురాజ్యంగా వ్యవహరిస్తున్నారు. పశ్చిమ ప్రాంతంలో త్రాగునీటి సమస్య వెంటాడుతుంది. పారిశుద్ధ్య పనులు చేసేవారే లేరు. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది. రోడ్లకు మరమ్మతులు చేసే దిక్కు దివాసం కూడా లేకుండా పోయింది. దీంతో జిల్లాలో సామాన్య ప్రజానీకం అనేక సమస్యలతో బాధపడుతున్నా వారి గురించి పట్టించుకునేవారు కరువయ్యారు. అధికారంలో ఉన్న ఎమ్మెల్యేలు, మంత్రులు ఆయా నియోజకవర్గ సమస్యలను పరిష్కరించుకుంటూ మంచిపేరు తెచ్చుకొని మళ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ప్రజల మన్ననలు పొందాలి. అయితే అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు గత ఎన్నికల్లో పోటీచేసిన నియోజకవర్గాలను పక్కనపెట్టి కొత్త నియోజకవర్గాల్లో పోటీ చేసేందుకు వైసీపీ అధిష్టానం నిర్ణయం తీసుకుంది. దీంతో నిన్న మొన్నటి వరకు ఆయా నియోజకవర్గాల సమస్యలపై దృష్టి పెట్టిన నేతలు పక్క నియోజకవర్గంపై దృష్టి పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో ఆయా నియోజకవర్గాల్లో ఉన్న సమస్యలను తెలుసుకునే ప్రయత్నం చేయకుండా ఆ నియోజకవర్గాల పార్టీల నాయకులు పరిచయ కార్యక్రమాల్లో నిమగ్నమయ్యారు. అధికార పార్టీకి చెందిన నేతలు అలా ఉంటే ప్రతిపక్షానికి చెందిన టీడీపీ నేతలు కూడా వారు కూడా ప్రతిపక్ష పాత్ర పోషించకుండా ఎన్నికల్లో పోటీ చేసేందుకు అధిష్టానాన్ని మెప్పించి టిక్కెట్లు సాధించుకోవడం, ఓట్లు రాబట్టుకునే పనిలో నిమగ్నమయ్యారే తప్ప ప్రజా సమస్యలపై స్పందించి వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి ప్రయత్నాలు చేస్తున్న దాఖలాలు కన్పించడం లేదు ఏదిఏమైనా ప్రజా ప్రతినిధులు వచ్చే సార్వత్రిక ఎన్నికలపైన దృష్టి సారించడంతో అధికారులు కూడా తమకేమీ సమస్యలు పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. తూతూ మంత్రంగా ఆఫీసుకు వెళ్లడం రావడం తప్ప ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడంలో అధికారులు, ఇటు ప్రజా ప్రతినిధులు వైఫల్యం చెందారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

3న జిల్లాకు సీఎం జగన్ రాక

విశాలాంధ్ర - బాపట్ల : సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి మార్చి 3న బాపట్ల జిల్లాలోని అద్దంకి నియోజక వర్గంలోని కొరిశపాడు మండలం పిచ్చికలగుడిపాడు గ్రామంలో జరగనున్న సిద్ధం సభను నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ సభాస్థలి,పార్కింగ్ ప్రదేశాలను సోమవారం పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. సిద్ధం సభకు వచ్చే ప్రజలకు ప్రయాణికులకు, వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవలసిన చర్యల బందోబస్తు విధులు నిర్వహించడానికి వచ్చే పోలీస్ అధికారులు, సిబ్బందికి వసతి సౌకర్యాలపై అధికారులకు పలు సూచనలు చేశారు.అనంతరం పార్కింగ్కు అనువైన ప్రదేశాలను పరిశీలించి పార్కింగ్కు అనువుగా సిద్ధం చేయాలని తక్షణమే పనులు ప్రారంభించాలని అధికారులకు సూచించారు.జిల్లా ఎస్పీతో పాటు చీరాల డిఎస్పీ ఎస్.ప్రసాద్ రావు,ఎస్.బి ఇన్స్పెక్టర్ వి.మల్లికార్జునరావు,అద్దంకి రూరల్ సిఐ ఏ.శివరామకృష్ణారెడ్డి,అద్దంకి టౌన్ సిఐ పి.కృష్ణయ్య, సంతమాగులూరు సిఐ కె.నరసింహారావు, మార్టూరు సర్కిల్ సిఐ సి.సీతారామయ్య, మార్టూరు సిఐ ఎస్.వి.రాజశేఖర్ రెడ్డి, చీరాల రూరల్ సిఐ ఎన్.సత్యనారాయణ ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీసేందుకే

ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు

విశాలాంధ్ర - బాపట్ల : విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు నిర్వహిస్తుందని జిల్లా కలెక్టర్ రంజిత్ భాషా తెలిపారు. కలెక్టరేట్లోని స్పందన హాల్లో సోమవారం ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల పోస్టర్లను కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం లీడ్ బ్యాంకు మేనేజర్ కె.శివకృష్ణ మోహన్ మాట్లాడుతూ ఈ నెల 26 నుంచి మార్చి 1వ తేదీ వరకు ఆర్థిక అక్షరాస్య త వారోత్సవాలు పురస్కరించుకొని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లీడ్ బ్యాంక్ అధ్వర్యంలో జిల్లా స్థాయిలో వ్యాసరచన,నినాదం,పోస్టర్ అనే మూడు విభాగాల్లో పోటీలను పాఠశాల ఇంటర్మీడియట్ విద్యార్థులకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.వ్యాసరచన విభాగంలో నేను రాత్రికి రాత్రే మిల్లియనియర్గా మారితే ఆ డబ్బును ఎలా ఉపయోగిస్తాను అనే అంశంపై 300 పదాలతో ఇంగ్లీష్, తెలుగు, హిందీ భాషల్లో రాయాలని తెలిపారు.నినాదం విభాగంలో పొదుపు,చక్రవడ్డీ యొక్క శక్తి అనే అంశంపై,పోస్టర్ విభాగంలో డిజిటల్, సైబర్ పరిశుభ్రత అనే అంశంపై చేతితో గాని, డిజిటల్గా వేయవచ్చన్నారు. 10 నుంచి 25 ఏళ్ల లోపు వయస్సు ఉన్న విద్యార్థులు పాల్గొనవచ్చని తెలిపారు.

ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వహించాలి

మొదటి పేజీ తరువాయి

ఉపయోగపడుతుందని సరైన అవగాహన కలిగి ఉంటే క్రింది స్థాయి ప్రొసీడింగ్ ఆఫీసర్లు అసిస్టెంట్ ప్రొసైడింగ్ ఆఫీసర్లకు సక్రమంగా అవగాహన కల్పించగలుగుతారన్నారు.ఎన్నికల కమిషన్ అందించిన ఆర్ఒ హ్యాండ్ బుక్కును తప్పనిసరిగా చదివి అర్థం చేసుకోవాలన్నారు.ప్రతి ఎన్నిక కూడా కొత్తగానే ఉంటుందని భావించి పోలింగ్ ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహించేందుకు ఎన్నికల అధికారులు సిద్ధం కావాలన్నారు.ఇఆర్ఒలు అందరూ వాటికి సంబంధించిన నియోజకవర్గ పరిధిలో రూట్లు ఒక్కసారి పరిశీలించుకోవాలని సూచించారు.ఎఇఆర్ఒలు ప్రతి మండల పరిధిలోని పోలింగ్ కేంద్రాలు వాటికి సంబంధించిన రూట్లల్లో పోలింగ్ కేంద్రాలలో గల సౌకర్యాలను పరిశీలించి నివేదికలు అందజేయాలని ఆదేశించారు. శిక్షణ కార్యక్రమాన్ని ఎన్నికల అధికారులు సద్వినియోగం చేసుకొని సజావుగా ఎన్నికలు నిర్వహించే విధంగా ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఎన్నికల విధులు మాస్టర్స్ ట్రైనర్స్ కలెక్టరేట్ తహసిల్దార్ సీతారామయ్య, జిల్లా ఆడిట్ అధికారి హరికృష్ణ, సీఐ మురళి కృష్ణ, బాపట్ల తహసిల్దార్ శ్రావణ్ కుమార్లచే శిక్షణ ఇప్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, అడిషనల్ ఎస్పీ మహేష్,ఆర్డిఓ రవీందర్, రేపల్లె ఆర్డీవో షారోన్,మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్లు, మండల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిపథంలో చీరాల రైల్వే స్టేషన్

మొదటి పేజీ తరువాయి

మాట్లాడుతూ అమృత్ భారత్ రైల్వే స్టేషన్గా చీరాలను ఎంపిక చేసి రూ.17.13 కోట్ల వెచ్చించి అభివృద్ధి పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. విద్య,వైద్యం,అభివృద్ధిపై దృష్టి సారించే ప్రభుత్వాలను ప్రజలు ఎన్నుకోవాలని కోరారు.భాజపా బాపట్ల పార్లమెంటు నియోజకవర్గ కన్వీనర్ బండారుపల్లి హేమంత్ కుమార్ మాట్లాడుతూ డబ్లింగ్,ట్రిప్లింగ్ రైల్వే లైనుల నిర్మాణం చేస్తూ గూడ్స్ రవాణా వ్యవస్థ ద్వారా ప్రజలకు చేరువ అయ్యేలా కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు.ఆధునిక సౌకర్యాలు కల్పించి ప్రజలకు రైల్వే మరింత చేరువ అయిందన్నారు.గత ప్రభుత్వాల బడ్జెట్లతో పోలిస్తే 10 రెట్లు అధికంగా బడ్జెట్ కేటాయింపులు చేసి ఆధునిక హంగులు సమకూరుస్తున్నారని తెలిపారు.కార్యక్రమ ప్రారంభంలో వివిధ స్కూళ్ల నుండి వచ్చిన పిల్లలు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి.వివిధ పాఠశాలల్లో నిర్వహించిన వక్తృత్వ, వ్యాసరచన పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.అనంతరం ప్రధాని పర్యవుల్గా ప్రారంభించడాన్ని పెద్ద స్క్రీన్పై ప్రసారం చేశారు.శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో అరవపల్లి కుమార్,కారంపూడి పద్మిని,ఎల్ఐసి మేనేజర్ హరిప్రసాద్,విజయవాడ డివిజన్ ఏసీఎం శ్రీనివాసరెడ్డి,సింగయ్య,శ్రీనివాసరావు,శబరి,భాస్కర్,వివిధ విభాగాల సిబ్బంది,భాజపా నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నారాయణ స్వామి హుండీ ఆదాయం రూ.1,47,705

విశాలాంధ్ర-సీఎస్పురం : జిల్లాలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన శ్రీ మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం ఆదివారం ఆదాయం రూ.1,47,705 వచ్చినట్లు దేవస్థానం ఈఓ శ్రీగిరిరాజు నరసింహబాబు తెలిపారు. వీటిలో టిక్కెట్ల అమ్మకం ద్వారా రూ.59,110, లడ్డు ప్రసాదం అమ్మకం ద్వారా రూ.25,070, ఇతర విరాళాల ద్వారా రూ.3వేలు, అన్నదాన విరాళం ద్వారా రూ.60,525 వచ్చిందని వీటిలో విజయవాడకు చెందిన నాలి నందిని తండ్రి బసవయ్య అన్నదాన కార్యక్రమానికి రూ.17,100 ఇచ్చినట్లు ఈఓ తెలిపారు. మొత్తం 1,47,705 వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చిన ఆదినారాయణ, కొమ్మినేని వెంకటరావు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన నరేంద్రవర్మ

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల టీడీపీ జనసేన ఉమ్మడి అభ్యర్థిగా ఎంపికైన వేగేశన నరేంద్రవర్మ సోమవారం టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడును ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపామన్నారు. నియోజకవర్గాన్ని గెలి పించి కానుకగా ఇస్తా నని చంద్రబాబుకు తెలిపి నట్లు చెప్పారు. టీడీపీ జెండాను ఎగరవేయబో నున్నామని ఆశాభావం వ్యక్తం చేశారు.

వైసీపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

విశాలాంధ్ర - బల్లికురవ : రాబోవు సార్వత్రిక ఎన్నికలలో వైసీపీ విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని ఆ పార్టీ అద్దంకి నియోజకవర్గం ఇంచార్జ్ పానెం హనిమిరెడ్డి అన్నారు. సోమవారం అద్దంకి నియోజకవర్గ బహుజన సమాజ్ వాది పార్టీ ఇంచార్జ్ సురభి ప్రభాకర్ సోదరుడు సురభి మహేష్, కొప్పరపాలెం,కూకట్లపల్లి తదితర గ్రామాలకు చెందిన 100 కుటుంబాలు బిఎస్పి పార్టీకి రాజీనామా చేసి బల్లికురవ మండల వైస్ ఎంపీపీ ఇప్పల వెంకట సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో వైసీపీలో చేరారు. వీరికి హనిమిరెడ్డి పార్టీ కండువా కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మీ అందరిలో ఒకడిగా ఉంటూ నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. గ్రామాలలోని నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి వైసిపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. దేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి పార్టీలకతీతంగా సంక్షేమ పథకాల అందించిన ఏకైక ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు కావాలన్నా పేద బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాల అందాలన్న జగనన్నతోనే సాధ్యమన్నారు. మారుమూల గ్రామాలలో సైతం ప్రజలకు సకల సౌకర్యాలు కల్పిస్తూ అధికారులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పరిపాలనలో విప్లవాత్మక మార్పు తీసుకొచ్చారన్నారు.

ఉసుళ్ళపల్లిలో మెగా క్రికెట్ టోర్నమెంట్

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని ఉసుళ్ళపల్లి గ్రామంలో హెచ్‌సిసి ఆధ్వర్యంలో మెగా క్రికెట్ టోర్నమెంట్ బుధవారం నుండి మొదలవుతుంది. గెలుపొందిన వారికి మొదటి బహుమతి దాత బేతం అశోక్ నందనవనం పంచాయతీ వైసీపీ నాయకులు 20,116 రూపాయలు, ద్వితీయ బహుమతి దాత తెల్ల గద్దం వెంకట్రావు ఉమ్మనపల్లి వైసీపీ కన్వీనర్ సాయి బాలాజీ పెయింట్స్ కనిగిరి 15,116 రూపాయలు, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ బాల్స్ దాత ఈద దేవా ఉమ్మనపల్లి వైసీపీ నాయకులు బహుమతులు అందజేస్తున్నారని కమిటీ సభ్యులు తెలిపారు.

మద్దతు ధర అడిగితే కాల్చి చంపుతున్న మోదీ..!

కె.వీరారెడ్డి

విశాలాంధ్ర-ఒంగోలు : తమ పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలని రైతులు ఆందోళన చేస్తుంటే బీజేపీ ప్రభుత్వం కర్కశంగా పోలీసులతో వారిని కాల్చి చంపుతుందని ఇదేనా రామరాజ్యమా అని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వీరారెడ్డి ప్రశ్నించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు మోటారు సైకిల్ నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల ఆదాయం రెట్టింపు చేస్తా అని ప్రగల్భాలు పలికిన మోదీ ఇప్పటివరకు కనీసం మద్దతు ధర కూడా ఇవ్వలేదన్నారు. దేశంలో వ్యవసాయం లాభసాటిగా లేక అప్పుల బాధతో లక్షల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు వ్యవసాయాన్ని కార్పొరేట్ చేతుల్లో పెట్టేందుకు రైతులు, రైతు కూలీల పొట్ట కొట్టేందుకు బిజెపి పెద్ద కుట్ర పన్నుతుందని అందులో భాగంగా మూడు వ్యవసాయ చట్టాలను తీసుకువస్తే వాటిని రద్దు చేయాలని ఢిల్లీలో రైతులు నిరవధిక పోరాటం చేసి రద్దు చేయించుకున్నారన్నారు. రైతులు పండించిన అన్ని రకాల పంటలకు కనీసం మద్దతు ధర చట్టబద్ధత కల్పించాలని, వ్యవసాయ రుణాలు మాఫీ చేయాలని, భూ సేకరణ చట్టం 2013ను పటిష్టంగా అమలు చేయాలని, డబ్ల్యూటీవో నుండి వైదొలగాలని, రైతులు రైతు కూలీలకు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రైతులు ఢిల్లీలో ఆందోళన చేస్తుంటే మోదీ ప్రభుత్వం అత్యంత కర్కశంగా జనరల్ డయ్యార్ లాగా వ్యవహరిస్తూ రైతులను కాల్చి చంపిందని అత్యంత కిరాతకమైన ప్రభుత్వం బిజెపి అన్నారు. ఇటువంటి నిరంకుశత్వ కిరాతకమైన బిజెపి ప్రభుత్వాన్ని రైతులు ఓడించక తప్పదన్నారు. గతంలో మూడు వ్యవసాయ చట్టాలకు మద్దతు పలికిన వైసిపి, టిడిపి ఎంపీలు పోరపాటు అయిందని చెప్పారు. ఇప్పుడు మాత్రం రైతులను కాల్చి చంపుతుంటే నోర్లను కాషాయ దారాలతో కుట్టేసుకున్నారన్నారు. చంద్రబాబు నాయుడు, జగన్మోహన్ రెడ్డి, పవన్ కళ్యాణ్ ముగ్గురు ఢిల్లీ పోయి బిజెపికి కట్టుబానిసలుగా ఉన్నారన్నారు. వీళ్ళా మన రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేది? అవినీతి అక్రమ కేసులకు భయపడి బిజెపితో ఒకరు ప్రత్యక్షంగా మరొకరు పరోక్షంగా పొత్తు పెట్టుకున్నారని ఈ అనైతిక పొత్తు రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీస్తుందన్నారు. దేశం, రైతు బాగుండాలంటే బిజెపిని గద్దె దింపాలన్నారు వచ్చే ఎన్నికలలో రాష్ట్ర ప్రయోజనాలను రైతు ప్రయోజనాలను దేశ ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని బిజెపిని ఓడించి ఇండియా కూటమిని గెలిపించాలని కోరారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.శ్రీను అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వి హనుమారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్రావు, ఏఐటీ యూసీ నాయకులు పీవీర్ చౌదరి, సీఐటీయూ నాయకులు కొండారెడ్డి, ఆంజనేయులు, రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు, మోహన్, ఏఐఎఫ్ టీయూ నాయకులు సాయి, చావాలి సుధాకర్, కిసాన్ కాంగ్రెస్ నాయకులు రాజగోపాల్ రెడ్డి, సుబ్బారావు, సుందరం మొదలగువారు పాల్గొన్నారు.

నెప్పల సుబ్బారాయుడు దంపతులకు సన్మానం

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : ప్రవాస భారతీయులు శ్రీ నెప్పల సుబ్బారాయుడు శారద దంపతులను సోమవారం నాడు హైదరాబాదులోని హోటల్ తాజ్ కృష్ణలో ఘనంగా సన్మానించారు ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం చోకూరుపాడు శ్రీ వేణుగోపాలస్వామి సాంస్కృతిక ఉన్నత పాఠశాల హుజోత్సవ కమిటీ సభ్యులు ఆయన కలిసి పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థి శ్రీ నెప్పల సుబ్బారాయుడు దంపతులు పాఠశాల వజ్రోత్సవ వేడుకల్లో పాల్గొన్న లేకపోవడం వల్ల ఆయన తోటి విద్యార్థులు నాటి స్నేహితులు అప్పులు అమెరికా నుండి హైదరాబాదు రాగానే హోటల్ తాజ్ లో కలిసి ఆనాటి విశేషాలు అనుభవాలను నెప్పల కుటుంబ సభ్యులతో పంచుకున్నారు ఆనాటి జ్ఞాపకాలతో పాటు పాఠశాల అభివృద్ధికి ఆయన చేసిన కృషిని కొనియాడారు ఈ సన్మాన కార్యక్రమంలో పాఠశాల కమిటీ సభ్యులు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

వైసీపీ అవినీతి,అరాచకాలు ఇంటింటా తెలియపరచాలి

విశాలాంధ్ర-పామూరు : రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, అవినీతి, అరాచకాలు, విధ్వంసక పాలన గురించి ఇంటింటా తెలియపరచాలని టీడీపీ మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, తెలుగు యువత నాయకులు ఎంపీటీసీ బొల్లా నరసింహారావు చౌదరి అన్నారు. సోమవారం మండల టిడిపి కార్యాలయంలో పట్టణంలోని 18 బూతుల ఇన్చార్జులు, ఫోర్ మెన్ కమిటీ సభ్యులతో సమావేశం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన, తెలుగుదేశం పార్టీల కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు జరిగే సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలు ప్రతి ఓటరుకు అందించి రానున్న ఎన్నికల్లో ఉగ్ర నరసింహారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరాలన్నారు. సమావేశంలో మాజీ సర్పంచ్ దీవి మనోహర్, రావుల పార్లమెంట్ టిడిపి కార్యదర్శి సయ్యద్ అమీర్ బాబు, మండల తెలుగు రైతు అధ్యక్షులు మన్నం రమణయ్య, పందిటీ హరీష్, ఉప్పలపాటి హరిబాబు, షేక్ గౌస్ భాష, ఇర్రి కోటిరెడ్డి, ఖాజా రహ్మతుల్లా, యస్. తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే జగనన్న ధ్యేయం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా జగనన్న నాయకత్వంలోని వైకాపా ప్రభుత్వం పనిచేస్తున్నదని నియోజకవర్గ వైకాపా ఇంఛార్జి కరణం వెంకటేష్ అన్నారు. మండలంలోని దేవాంగపురి గ్రామ పంచాయతీ సచివాలయం-1లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గుర్తించిన లబ్దిదారులతో సమావేశం నిర్వహించారు. కరపత్రాలను అందించి జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు,గవిని శ్రీనివాసరావు,వైకాపా అధ్యక్షులు ఆసాది అంకాల రెడ్డి, బొడ్డు సుబ్బారావు, ధనుంజయ,పన్నెం వరప్రసాద్, పృథ్వి వెంకట సుబ్బారావు, నాసిక హనుమంతరావు,గుత్తి శ్రీనివాసరావు, సప్రం లవ్ కుమార్,బేల్లె హేమంతరావు, మాచర్ల హేమంత్ కుమార్,మండా గిరీష్,దివి జయరామ్,పంచాయితీ సెక్రటరీ బందారు మురళీ బాపూజీ, సిబ్బంది, స్థానిక వైకాపా నాయకులు, సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు, గృహసారధులు తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ ఇన్చార్జిగా బలబద్ర శ్రీను

విశాలాంధ్ర-సీఎస్‌పురం : నూతన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ ఇన్చార్జిగా బలబద్ర శ్రీను మాదిగ వేమవరపు ఎలిషానంద్ మాదిగ ఎన్నుకున్నారు. కనిగిరి నియోజకవర్గ సిఎస్పురం మండలంలోని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల జేపీ రాజు మాదిగ కనిగిరి నియోజకవర్గం ఎంఆర్పిఎస్ ఎంఎస్పి నాయకులు ఎంఇఎఫ్ నాయకులు ఆంటోనీ టీచర్ వీరి ఆధ్వర్యంలో సిఎస్పురం మండల స్థానిక హెడ్ క్వార్టర్లో ఉంటున్న బలభద్ర శీను మాదిగ మండలంలోని అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన వేమవరపు ఎలీషా ఆనందమాదిగలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరి ఆధ్వర్యంలో ఉమ్మడి ప్రకాశం అద్దంకిలో జరగబోయే ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సభ నిర్వహించారు. ఈ సభకు ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల వ్యవస్థాపకులు మానేశ్వరి మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథులుగా రానున్నారు. కనుక ప్రతి గ్రామం నుండి భారీ సంఖ్యలో పాల్గొని ఈ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బలబద్ర రాంబాబు మాదిగ, బలబద్ర రవి మాదిగ, బలభద్ర రమేష్ మాదిగ, ఇస్మాయిల్ సురేష్ నారాయణ పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

IN THE COURT OF THE VIITH ADDITIONAL DISTRICT JUDGE COURT : : ONGOLE

EP No. 307 / 2022
IN
ARBITRATION CASE NO : 142 / 2021

Between:-
M/s. Shriram City Union Finance Ltd., Sullurpeta
Rep.by its G.P.A. Holder **A. Ramana Reddy,**
S/o. Late Lakshmi Reddy, aged about 53 years,
R/o.Nellore. **D.Hr./Claimant**

Vs

Gattu Mallikarjuna & 2 Others .... **J.Drs./Respondents**

వేలం ప్రకటన

ఈ దిగువ తెలుపబడిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టు నందు **తేది. 07-03-2024** న ఉదయం గం॥ 10.30 ని॥లకు పై కోర్టు నందు వేలం వేయబడును. కావున స్థిరాస్తిని వేలంలో పాల్గొని పాడదలచినవారు పై కోర్టు నందు ది. **07-03-2024** న హాజరై వేలం పాడుకొనవచ్చును.

స్థిరాస్తి షెడ్యూలు: Prakasam District, Ongole Sub-District, Maddipadu Mandal, Doddavaripadu Grama Panchayat and village accounts, Plot bearing No.89, an extent of **200 sq. yards** in **Sy Nos. 42/3(p), 68/1(p), 70/4, 72/1,2,73(P), 74,75(P), 76/1(P), 2(P), 79(P), 81/4 5(P),6(P), 8(P) and 10(P)** layout approved by the Director of Town and Country planning, Government of A.P., through Technical Layout pattern in **T L P No.19/2010/G Vide Lr D Dis No.6553/2009/G dt. 10-06-2010** for development of **Ac. 18-41 cents** out of a total extent of **Ac.27-23 1/2 cents, Plot No.89** extent **200 s q yards** Vacant site. **East** : 40 ft wide road, **West** : Plot No.93, **North** : Plot No.88, **South** : Plot No.90

DHR VALUE : 15,00,000/-
AMINA VALUE: 15,00,000/-
HEARING DATE : 07-03-2024

పసుమర్తి శ్రీధర్, అడ్వకేట్, ఒంగోలు.

IN THE COURT OF THE VIITH ADDITIONAL DISTRICT JUDGE COURT : : ONGOLE

EP No. 576 / 2019
IN
ARBITRATION CASE NO : 173 / 2018

Between:-
M/s. Shriram City Union Finance Ltd., Ongole
Rep.by its G.P.A. Holder **P. Sreenu Basha,**
S/o. Khasim Khan, aged about 47 years,
R/o.Ongole. **D.Hr./Claimant**

Vs

Kancharla Veera Swamy & 2 Others ....**J.Drs./Respondents**

వేలం ప్రకటన

ఈ దిగువ తెలుపబడిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టు నందు **తేది. 07-03-2024** న ఉదయం గం॥ 10.30 ని॥లకు పై కోర్టు నందు వేలం వేయబడును. కావున స్థిరాస్తిని వేలంలో పాల్గొని పాడదలచినవారు పై కోర్టు నందు ది. **07-03-2024** న హాజరై వేలం పాడుకొనవచ్చును.

స్థిరాస్తి షెడ్యూలు : Prakasam District- Ongole Sub District - Parchur Mandal and Sub-District - Parchur Gram Panchayat - Parchur Village - 14th Block, Door No. 14-52, Assessment No. 3211 without Door Number - S.No.346/1- R.C.C Building - An extent of 298 3/4 sq. yds. or 250.95 sq.mts. of site and in this, R.C.C. Building measuring 1325 sq.ft with doors, door frames, windows, electrical fittings, service connections etc. **Bounded by:- East :** K. Kumaraswamy : 31.6 feet, **West :** House of P. Rajani : 33 feet, **North :** Panchayat Road : 84.6 ft, **South :** Land of C. Appaiah : 82.3 feet

DHR VALUE : 35,00,000/-
AMINA VALUE: 35,00,000/-
HEARING DATE : 07-03-2024

పసుమర్తి శ్రీధర్, అడ్వకేట్, ఒంగోలు.

అధ్వానంగా తెల్లగట్ల-ముటుకుల రహదారి

విశాలాంధ్ర-పుల్లలచెరువు : మండలంలోని తెల్లగట్ల – ముటుకుల వెళ్లే రహదారి నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారి దారుణంగా మారింది. ఈ రోడ్డు గుండా మండల కేంద్రంలోని పుల్లలచెరువు అనకొండ, మాచర్ల, మార్కాపురం బస్సులు ప్రైవేటు వాహనాలు, అదేవిధంగా గుంటూరు యార్డ్‌కి వెళ్లే మిర్చిలోళ్లు రద్దీగా ఉండేది ఈ రహదారి. రోడ్డును పగులగొట్టి రైతులు తమ పొలాలకు అడ్డంగా పైప్ లైన్ వేయగా ఆ పైప్ పగిలిపోయింది. దీంతో ఆ రోడ్డులో నీరు నిలిచి గుంతలమయంగా మార డంతో వాహనాలు కూరుకుపోతున్నాయని వాహనదారు లు వాపోతున్నారు. పంచాయతీ కార్యదర్శి, ఎంపీడీవో పట్టించుకోవడం లేదని అక్కడి జనం ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

నేడు పొట్లపాడులో 'మన ఊరికి మన శివన్న'

విశాలాంధ్ర-కురిచేడు : మండలంలోని పొట్లపాడు గ్రామానికి సార్వత్రిక ఎలక్షన్లు దగ్గర పడటంతో దర్శి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ప్రస్తుత వైఎస్ఆర్ పార్టీ దర్శి నియోజకవర్గ ఇన్చార్జి బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి మరియు జెడ్పీ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు ఎన్నికల ప్రచారానికి వస్తారని సచివాలయ మండల కన్వీనర్ మాజీ ఎంపీపీ మేరువ సుబ్బారెడ్డి సోమవారం విలేకర్ల సమావేశంలో తెలి పారు. ఈ కార్యక్రమానికి మండల వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు బూచేపల్లి అభిమానులు హాజరుకావాలని అలాగే సచివాలయ కన్వీనర్లు వైయస్సార్ పార్టీ మండల కన్వీనర్లు జెడ్పిటిసి ఎంపీటీసీలు ఎంపీపీ పంచాయతీ ప్రెసిడెంట్‌లో ఏఎంసి డైరెక్టర్లు ఎస్సీ సెల్ అధ్యక్షులు జిల్లా సాంస్కృతిక శాఖ అధ్యక్షులు మైనార్టీ సెల్ అధ్యక్షులు వార్డు మెంబర్లు వాలంటరీలు గృహ సారధులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కోరారు.

కామూరిని కలిసిన ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

విశాలాంధ్ర-కొమరోలు : గిద్దలూరు నియోజకవర్గ వైసీపీ నాయకులు, మనోజ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కామూరి రమణారెడ్డిని గిద్దలూరు నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి, మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఎంపీపీ అమూల్య, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు,నాయకులు పాల్గొన్నారు.

వాణిజ్య విభాగం అధ్యక్షుడిగా కన్నెగంటి

విశాలాంధ్ర - మార్టూరు : టీడీపీవాణిజ్య విభాగం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా కన్నెగంటి శ్రీనివాసరావు, అర్వపల్లి కౌశిక్‌లు నియమి మేరకు తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆమోదించి నట్లు మార్టూరు మండల టీడీపీ అధ్యక్షుడు తాటి నాగేశ్వరరావు తెలిపారు. ఉపాధ్యక్షులుగా మార్టూరుకు చెందిన చెరుకూరి అంజి బాబు, గుడివాడ సుబ్ర హ్మ ణ్యం,కార్యనిర్వాహక కార్య దర్శులుగా అర్వ శ్రీనివాసరావు, తిరువీధుల మస్తాన్ రావు,అర్వపల్లి సురేంద్ర, కార్యదర్శులుగా మారం సాయికుమార్, గట్టా మానదీరావు,అర్వపల్లి మల్లికార్జు నరావులు నియమితులయ్యారని పేర్కొన్నారు.

వెలిగొండ ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

రైతు సంఘం నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు టీసీహెచ్ చెన్నయ్య డిమాండ్

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : పశ్చిమ ప్రకాశం ఆశాజ్యోతైన పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని రైతు సంఘం నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు టీసీహెచ్ చెన్నయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రైతు సంఘం బృందంతో కలిసి యర్రగొండపాలెం తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్‌కు వినతి పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామినాథన్ కమిషన్ సిఫార్సు ప్రకారం పంటలకు మద్దతు ధరల చట్టం అమలు చేయాలన్నారు. ఢిల్లీ సరిహద్దుల్లో రైతులపై కాల్పులు జరిపిన హర్యానా పోలీసులపై క్రిమినల్ కేసులు పెట్టాలన్నారు. పంట ఉత్పత్తులకు సీ 2.50 సూత్రాన్ని అమలు చేయాల న్నారు. సమగ్ర పంటల బీమా పథకాన్ని అమలు చేయాలన్నారు. ఢిల్లీ సరిహద్దుల్లో ఉద్యమాలలో మరణించిన 5మంది రైతులకు ఎక్స్ గ్రేసియా ఇవ్వాలన్నారు. అబిదాబిలో ఈనెల 26 నుంచి 29 వరకు జరుగు ప్రపంచ వాణిజ్య సంస్థ సమావేశాలకు భారత ప్రభుత్వం బహిష్కరించాలని కోరారు. డబ్ల్యూటీవో నిర్ణయాలు మన దేశ రైతాంగానికి వ్యతిరేకంగా ఉన్నందున మన ప్రతినిధి బృందం బహిష్కరించాలన్నారు. ఆయనతో పాటు రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు బాణాల రామయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, రైతులు ఆవుల యోగయ్య, మొగిలి వెంకటేశ్వర్లు, వై వెంకట శివయ్య, సాంబయ్య, నక్కా తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలకు సంసిద్ధం కావాలి

- గిద్దలూరు టీడీపీ ఇన్‌ఛార్జి ముత్తుముల

విశాలాంధ్ర-గిద్దలూరు : తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు సార్వత్రిక ఎన్నికలకు సంసిద్ధం కావాలని గిద్దలూరు టీడీపీ ఇన్‌ఛార్జి ముత్తుముల అశోక్‌రెడ్డి పిలుపునిచ్చారు. పట్టణం లోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నియో జకవర్గ స్థాయి సమీక్షా సమావేశంలో వారు మాట్లాడుతూ పార్టీ ఆదేశించిన ప్రతీ కార్యక్రమాన్ని గ్రామాల్లో విజయవంతంగా పూర్తి చేయాలని, మరో 50 రోజుల్లో ఎన్నికలు పూర్తి అవుతాయని గిద్దలూరు నియోజకవర్గంలో టీడీపీ జెండా ఎగరబోతుందని ఎవరు ఎన్ని జిమ్మిక్కులు చేసిన, అవాకులు చవా కులు పేలిన టీడీపీ అభ్యర్థిగా తానే పోటీ చేస్తున్నా నన్నారు. మంగళవారం నాడు గిద్దలూరు పట్టణం లోని షాదీఖానాలో నియోజకవర్గ ముస్లిం మైనారి టీల ఆత్మీయ సమావేశం జరగనుందని ఈ సమావేశానికి మైనార్టీ సోదరులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వచ్చే నెల 2, 3 తేదీల్లో టీడీపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గిద్దలూరు రానున్నారని నియోజకవర్గంలోని తెలుగుదేశం, జనసేన కు టుంబ సభ్యులతో సమావేశం అవుతారన్నారు. గిద్ద లూరు నియోజకవర్గంలో ప్రతీ ఒక్కరూ తెలుగుదేశం చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని తెలియ చేయాలనీ టీడీపి జనసేనల ఉమ్మడి మ్యాని ఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను క్లుప్తంగా ప్రజలకు తెలియ చేయాలని, వైసీపీ పాలనలో జరిగిన అరాచక పాల నను, దోపిడీని వివరించాలని, రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం టీడీపి జనసేనల ఉమ్మడి ప్రభుత్వంతోనే సాధ్యమని తెలియచేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు మౌలానా ముస్తక్ అహ్మద్ మరియు గిద్దలూరు టీడీపి మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, మైనార్టీ నాయకులు, సర్పంచులు, మాజీ సర్పంచులు, పట్టణ కౌన్సిలర్లు, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు , టీడీపి సీనియర్ నాయకులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ప్రజలకు సేవకుడిగా పనిచేస్తా ఆదరించండి: ఎమ్మెల్యే అన్నా

విశాలాంధ్ర-కొనకనమిట్ల : నియోజకవర్గ ప్రజలకు సేవకుడిగా పని చేసే భాగ్యం కల్పించాలని గిద్దలూరు ఎమ్మెల్యే మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త అన్నా వెంకట్ రాంబాబు అన్నారు సోమవారం మండల కేంద్రమైన కల్యాణ మండపంలో జరిగిన వాలంటీ ర్లకు వందనం కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. తమ తల్లిదండ్రుల పేరుతో ట్రస్టును ఏర్పాటు చేసి తమ సొంత నిధులతో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. నిస్వార్థంగా పని చేయాలని తీర్మానించుకున్న నన్ను సీఎం ఆదేశాల మేరకు మార్కాపురం నియోజకవర్గం నుంచి వైకాపా అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పని చేసి గెలుపుకు కృషి చేయాలన్నారు. ప్రజలు నమ్మకాన్ని వమ్ము చేయ కుండా అన్ని వర్గాలకు అందుబాటులో ఉండి సేవ లందించే అవకాశం కల్పించాలన్నారు కార్యకర్తలు నాయకులు విభేదాలు విడనాడి సమిష్టిగా పని చేయాలన్నారు. అనంతరం వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో పాల్గొని వాలంటీర్లకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులు రెడ్డి ఎంపీపీ మురళీకృష్ణ జడ్పిటిసి ఏడుకొండలు వైకాపా కన్వీనర్ శంకర్‌రెడ్డి ఎస్సీ సెల్ జిల్లా సెక్రెటరీ సిహెచ్ కోటేశ్వరరావు సొసైటీ అధ్యక్షులు కామసాని వెంకటేశ్వర్‌రెడ్డి ఎంపీటీసీ సభ్యురాలు కళ్ళం సుబ్బమ్మ మండల సచివాలయ కన్వీనర్ సురవరపు పెద్ద వెంకటరెడ్డి నాయకులు సిగనం కొండయ్య మాజీ సర్పంచ్ కొండారెడ్డి ఎంపిటిసి సభ్యురాలు నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

విజ్ఞాన గని సాహితీ జూనియర్ కాలేజ్

విశాలాంధ్ర-గిద్దలూరు : వంద మందిలో ఉన్న మీకు ఒక ప్రత్యేకత కలిగి ఉండాలంటే చదువు ఒకటే మార్గమని మాజీ ఎమ్మెల్యే ముతుముల అశోక్ రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక ఎస్.ఎస్. కన్వెన్షన్ హాలులో సాహితీ జూనియర్ కాలేజ్ ఫేర్వెల్ డే వేడుకల సభకుఆయన ముఖ్యఅతిథిగా హాజ రయ్యారు. ఒక పేద కుటుంబానికి సమాజంలో ఉన్నత స్థానం కలగాలంటే ఒకే ఒక మార్గం విద్య అని, సాధారణ వ్యక్తులను సైతం ప్రపంచం గర్వించే స్థాయికి చేరుస్తుందన్నారు. జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు పి.స్వరూప రెడ్డి మాట్లాడుతూ జీవితమన్నది పరీక్షల కంటే ఎంతో విలువైనదని, పరీక్షలు జీవనమరణ సమస్య కానే కాదని, ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు సిద్ధం కావాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ పి కొండారెడ్డి మాట్లాడుతూ ఇంతటి ఘన విజయానికి కారకులైన విద్యార్థులకు, సాహితీ విద్యాసంస్థ పై నమ్మకము ఉంచి వారి బిడ్డలను చదివిస్తున్న తల్లిదండ్రులకు, ఉన్నత ఫలితాలను సాధించడానికి కృషి చేస్తున్న అధ్యాపక బృందానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. మాజీ సర్పంచ్ దప్పిలి భాస్కర్ రెడ్డి, డి. బాలీశ్వరయ్య, పాఠశాలల కరస్పాండెంట్లు జి రంగస్వామి రెడ్డి, కే రామిరెడ్డి, ఎం చంద్రశేఖర్, షేక్ అచ్చుకట్ల ఖాజావలి, సుబ్బారెడ్డి, శివ, కళాశాల అధ్యాపకులు పి.శిరీష రెడ్డి, కె.భాస్కర్, బి .నాగిరెడ్డి, పి. మురళీమోహన్ రెడ్డి,ఎం శివ శంకర్ రెడ్డి, ఏ రాజేష్, ఎస్ ఆర్ ప్రసాద్ రెడ్డి, ఎం వినయ్ కుమార్, కే నాగరాజ్, పీవీ జనార్దన్, సతీష్, పాండు నాయక్, వాసు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని అన్ని గ్రామాలలో గల ఐదు సంవత్సరాలు వయసు గల ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయాలని ముండ్లమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు ఎం జాస్మిన్, జంగా వెంకటేశ్వర రెడ్డిలు తెలిపారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అంగన్వాడీలు, ఏఎన్ఎంలు, ఆశాలకు పోలియోపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ అనుకున్న టార్గెట్ ప్రకారం గ్రామాల్లో గల చిన్నారులను గుర్తించి వారందరికీ పోలియో చుక్కలు వేయించేలా కృషి చేయాలి అన్నారు. ప్రతి ఇంటింటికి తిరిగి చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారా లేదా అని విచారించి పోలియో చుక్కలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ నారాయణరావు, హెల్త్ ఎడ్యుకేటర్ శారద, హెల్త్ సూపర్వైజర్ కన్యాకుమారి, హెల్త్ అసిస్టెంట్ పి సుబ్బారావు, ప్రభుదాసు, యుగంధర్, నాగార్జున, దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

చీమకుర్తి సిపిఎస్‌కు అబాకస్‌లో ప్రథమ స్థానం

విశాలాంధ్ర-చీమకుర్తి : విశ్వం ఎడిట్ ల్యాబ్ నందు నిర్వ హించిన అగాన్ జిల్లా స్థాయి అబాగస్ కాంపిట ేషన్‌లో సిపిఎస్‌కు చెంది న అడకాపూర్వ సీనియర్ స్థాయి మొదటి బహుమతిని సాధించింది. గవదకట్ల ఈశ్వర్ సీనియర్ స్థాయిలో రెండో బహుమతిని సాధించారు. వీరిని సిపిఎస్ ఉపాధ్యాయ బృందం సిపిఎస్ కరస్పాండెంట్ సెక్రెటరీ ఎన్.చంద్రశేఖర్, డైరెక్టర్ ఎన్. విద్యాపవన్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయ బృందం వారిని అభినందించారు.

అద్దంకిలో వైసీపీ విజయం తథ్యం

విశాలాంధ్ర-అద్దంకి: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి మార్చి 3న అద్దంకి నియోజకవర్గంలో నిర్వహించనున్న సిద్ధం సభ ద్వారా అద్దంకి నియోజకవర్గంలో వైకాపా విజయం తథ్యమని నియోజకవర్గ వైకాపా ఇన్‌చార్జి పానెం హనిమిరెడ్డి అన్నారు. సోమవారం సింగరకొండ రోడ్డులోని వైకాపా కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ వైసీపీ కార్యకర్తల సమావేశంలో సిద్ధం వాల్‌పోస్టర్స్‌ను హనిమిరెడ్డి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా అందిస్తున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్ళీ వైఎస్.జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయాలన్నారు. త్వరలో జరగబోయే సిద్ధం సభకు ప్రజలు భారీగా తరలివచ్చి రాష్ట్ర చరిత్రలో ఒక మైలురాయి లాగా నిలిచేలా చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.కార్యక్రమంలో వైకాపా ముఖ్య నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువులో రాణించాలి

విశాలాంధ్ర-తాళ్లూరు : విద్యార్థులు చదువులో రాణించి జీవితంలో ఎదగాలని ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ పి.ఎం. శ్రీధర్ అన్నారు. మండల కేంద్రమైన తాళ్లూరులోని ఊటుకూరు కోటయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల 46వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం కళాశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ శ్రీధర్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షల కొరకు బాగా చదివి ,మంచిగా పరీక్షలు రాసి, మంచి మార్కులు పొంది ,జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆయన కోరారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులచే పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వార్షికోత్సవ కార్యక్రమంలో కళాశాల సివిక్స్ లెక్చరర్ వై గురవయ్య, ఎకనామిక్స్ లెక్చరర్ పార్వతీ బాయ్, తెలుగు అధ్యాపకులు కోటేశ్వరరావు, ఇంగ్లీష్ అధ్యాపకులు లలిత బోస్, ఒకేషనల్ అధ్యాపకులు లక్ష్మయ్య, అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

అమృత్ భారత్ రైల్వే స్టేషన్ల శంకుస్థాపన

విశాలాంధ్ర-గిద్దలూరు:అమృత్ భారత్ రైల్వే స్టేషన్‌ల శంకుస్థాపన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సోమవారం ప్రారంభ వేడుక గిద్దలూరు రైల్వే స్టేషన్‌లో పాల్గొన్న జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజ నేయులు, పట్టణ బీజేపీ అధ్యక్షుడు అపిసెట్టి ఉదయ్ శంకర్,జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ,జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి డాక్టర్ జె వి నారాయణ,జిల్లా కార్య వర్గ సభ్యులు ముప్పు రీ శ్రీనివాసులు,రాష్ట్ర కిసాన్ మోర్చ కార్య వర్గ సభ్యులు పిడత ల రమేష్ రెడ్డి,గిద్దలూరు అసెంబ్లీకో కన్వీనర్ గుమ్మా రాముడు, జిల్లా ఎస్సీ మోర్చ ప్రధాన కార్యదర్శి మట్టే మల్ల పుల్లయ్య, పట్టణ బిజెవైఎమ్ అధ్యక్షులు అలపాటి సాయి చరణ్,జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి బాదుల్ల,జిల్లా ఓ బి సి ఉపాధ్యక్షులు కె ప్రవీణ్ గౌడ్,నియోజక వర్గ యస్ సి మోర్చ ఇంఛార్జి బండారు జయ ప్రసాద్,సీనియర్ నాయకులు మారుతి ప్రసాద్,జిల్లా ఓ బి సి మోర్చ కార్యదర్శి వీర చక్రం,గిద్దలూరు రూరల్ మండలం అధ్యక్షులు తీరు పాల్ రెడ్డి,సీనియర్ నాయకులు శివ పురం రవి,నియోజక వర్గ గరిబ్ కళ్యాణ్ అన్న యోజన ఇన్‌ఛార్జి కమలా పాటి చంద్ర మోహన్,జిల్లా ప్రచార కమిటీ కన్వీనర్ ఆర్ కాసులు పాల్గొన్నారు.

మరోసారి జగనన్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

- సేవ చేసే అవకాశం ఇవ్వండి
- ఆసరా చెక్కులను పంపిణీ చేసిన అన్నా
- అన్నాకు బ్రహ్మరథం పట్టిన నాయకులు కార్యకర్తలు మహిళలు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు మేరకు డ్వాక్రా సంఘాల్లోని మహిళలకు రుణమాఫీ చేస్తానన్న హామీ నిలబెట్టుకున్న జగనన్న ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని గిద్దలూరు ఎమ్మెల్యే మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త అన్నా వెంకట రాంబాబు అన్నారు. మండల కేంద్రమైన కొనకనమిట్లలోని కళ్యాణ మండపంలో వైయస్సార్ క్రాంతిపథం వారి ఆధ్వర్యంలో సోమవారం వైయస్సార్ ఆసరా నాలుగో విడత చెక్కులు పంపిణీ చేసారు. ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో మన సీఎం జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలన్నీ నేరుగా మహిళల ఖాతాల్లో బటన్ నొక్కి జమ చేస్తున్నారన్నారు. మండలంలో 848 గ్రూపులలోని సభ్యులకు రూ.306141356 మంజూరు చేయడం జరిగిందన్నారు రెండుసార్లు అత్యధిక మెజారిటీతో గెలిపించిన గిద్దలూరు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు ఓటర్లంద రికీ రుణపడి ఉంటానని రానున్న ఎన్నికల్లో మార్కాపురం నుంచి పోటీ చేయనున్న నాకు మీకు సేవకుడిగా సేవ చేసే అవకాశంకల్పించాలని వేడుకున్నారు. మార్కాపురం ఏరియా కోఆర్డినేటర్ ఓ సుధాకర్ రావు వైయస్సార్ క్రాంతి పదం నివేదికలను చదివి వినిపించారు ఈ సమావేశానికి ఎంపీపీ ఎం మురళీకృష్ణ అధ్యక్షత వహించారు. జడ్పీటీసీ ఏడుకొండలు మండల మండల పరిషత్ ఉపాధ్యక్షుడు మెట్టు వెంకట్ రెడ్డి మండల వైకాపా కన్వీనర్ ఎం శంకర్ రెడ్డి ఎస్సీ సెల్ జిల్లా సెక్రెటరీ సిహెచ్ కోటేశ్వరరావు సచివాలయ మండల కన్వీనర్ సూరవరం పెద్ద వెంకటరెడ్డి సొసైటీ అధ్యక్షుడు కామసాని వెంకటేశ్వర రెడ్డిలు మాటాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జనార్ధన్ ఏపీఎం గోపాలకృష్ణ సీసీలు వేల్పుల ఎజ్రా, రామయ్య రాజయ్య ఎంఎంఎస్ అధ్యక్షురాలు స్వప్న సురభయ్య వెంకట్ రెడ్డివివో ఏలు డ్వాక్రా సంఘాల మహిళా సభ్యులు పాల్గొన్నారు. అంత రం ఆసరా చెక్కుల పంపిణీ చేశారు. తొలుత బస్టాండ్ సెంటర్లో గల వైయ స్సార్ విగ్రహానికి రాంబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నూతనంగా సమన్వయకర్తగా వచ్చిన రాంబాబుకు శాలు వాలు కప్పి పూల బొకేలు ఇచ్చి సత్కరించారు. సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

వలంటీర్లే జగనన్న సైన్యం...

- బూచేపల్లి శివప్రసాదరెడ్డి

విశాలాంధ్ర-దొనకొండ: ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా అహర్నిశలు శ్రమించే వలంటీర్లే జగనన్న సైన్యమంటూ దర్శి నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జీ, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జేసీఎస్ కన్వీనర్ గుంటు పోలయ్య అధ్యక్షతన సోమవారం జరిగిన వలంటీర్లకు వందనం కార్యక్రమంలో ఆయన జిల్లా పరిషత్ ఛైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వలంటీర్ వ్యవస్థ ఏర్పాటు చేయటంతో దళారులకు అడ్డుకట్ట వేస్తూ నేరుగా పేదవాని ఖాతాకు చేర్చేందుకు ఎంతగానో దోహద పడిందని, జగనన్న వలంటీర్లను కాదు నాయకులను సృష్టించారు. వలంటీర్లు అందరూ కల్మషం లేకుండా, ఒక్క రూపాయి ఆశించకుండా, ఇచ్చిన పారితోషికం సరిపోతుందని, జగనన్న పథకాలను నేరుగా చేర్చుతూమంటూ జగనన్నపై ప్రేమతో పని చేస్తున్నారన్నారు. కుల, మత, వర్గాలకు అతీతంగా జగనన్న పాలన చేస్తుండ టంతో ప్రజలంతా జగనన్నకే ఓటు వేస్తామంటూ చెప్తున్నారని, దీంతో 175 సీట్లకు 175 గెలుస్తామంటూ ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జగనన్న పాలనలో లబ్ధి పొందని ఇల్లు లేదని, ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయన్నారు. వలంటీర్లు, నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పని చేస్తే ఎన్ని పార్టీలు ఏకమై వచ్చినా జగనన్నను ఓడించలేవన్నారు. వలంటీర్లకు తగిన సమయంలో పారితోషికం పెంచటమే కాక ఉత్తమ పురస్కారాలతో సత్కరిస్తారన్నారు. రానున్న ఎన్నికల్లో తన బిడ్డను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జడ్‌పీ ఛైర్మన్ వెంకాయమ్మ కోరారు. అనంతరం సేవా రత్న పురస్కారాలు పొందిన దేవిలాల్, రోశయ్య, శివయ్య, మనోజ్ ప్రభాకర్, కృపా స్వరాజ్యమ్మలను శాలువలతో సన్మానించి పతకాలు, ప్రశంసా పత్రాలను అందజేశారు. వీరికి ప్రోత్సాహక నగదు రూ.30 వేల చొప్పున ఖాతాల్లో వేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ మండల ఇన్‌చార్జీ కాపా రమణారెడ్డి, బూచేపల్లి నందిని, ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళీ, మాజీ కన్వీనర్ కాకర్ల క్రిష్ణారెడ్డి, కర్నాటి ప్రసన్నాంజనేయరెడ్డి, సర్పంచ్ కొంగలేటి గ్రేస్ దేవానంద్, వైస్ ఎంపీపీ మిట్టా కోటిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ గుంటు పోలయ్య, ఎంపీడీఓ వి.వసంతరావునాయక్, ఎం ఎల్ఓ మార్టిన్, కోఆప్షన్ షేక్.గఫార్, ఎంపీటీసీలు గుంటు అజయ్, తాళ్లూరి నగేష్, బండారు రాజు, బత్తుల వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలిపై అఘాయిత్యానికి పాల్పడిన వ్యక్తి అరెస్టు

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని పోతవరం గ్రామములో ఈ నెల 21 వ తేదీ రాత్రి నిద్రపోతున్న వృద్ధురాలి పై అదే గ్రామానికి చెందిన చేనికల మల్లికార్జున అను వ్యక్తి అత్యాచారం చేయగా కేసు నమోదు జరిగింది. సిఐ రామా నాయక్ ఆధ్వర్యంలో దర్యాప్తు జరిపి నిందుతుడిని అరెస్ట్ చేసి కనిగిరి కోర్ట్ నందు హాజరు పరచగా నిందుతుడిని 14 రోజుల రిమాండ్ విధించి దర్శి జైలు కి పంపినట్లు ఎస్సై సైదుబాబు తెలిపారు.

సిద్ధం సభాస్థలి ప్రాంగణాన్ని పరిశీలించిన ఎస్పీ వకుల్ జిందాల్

విశాలాంధ్ర-అద్దంకి: వచ్చే నెల 3న బాపట్ల జిల్లాలోని అద్దంకి నియోజకవర్గం కొరిశపాడు మండలం పిచ్చికలగుడిపాడు గ్రామం జాతీయ రహదారి ప్రక్కన జరుగునున్న సిద్ధం సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి హాజరు కానున్న నేపథ్యంలో సభాస్థలి ప్రాంగణాన్ని,పార్కింగ్ ప్రదేశాలను జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ సోమవారం స్వయంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.సభకు వచ్చే ప్రజలకు,గుంటూరు,ఒంగోలు,హైదరాబాదు వైపు నుంచి వెళ్ళు ,వచ్చు ప్రయాణీకులకు,వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యల గురించి ,బందోబస్తు విధులు నిర్వహించడానికి వచ్చే పోలీస్ అధికారులు,సిబ్బందికి వసతి సౌకర్యాలు కల్పించడం గురించి అధికారులకు పలు సూచనలు చేశారు.అనంతరం పార్కింగ్‌కు అనువైన ప్రదేశాలను పరిశీలించి పార్కింగ్‌కు అనువుగా సిద్ధం చేయాలని తక్షణమే పనులు ప్రారంభించాలని అధికారులకు ఎస్పీ సూచించారు.కార్యక్రమంలో ఎస్పీ వెంట చీరాల డిఎస్పీ ప్రసాదరావు, ఎస్.బి.ఇన్‌స్పెక్టర్ వి,మల్లికార్జునరావు,అద్దంకి రూరల్ సీఐ శివరామకృష్ణారెడ్డి, టౌన్ సీఐ పి,కృష్ణయ్య,సంతమాగులూరు సీఐ నరసింహారావు,మార్టూరు సర్కిల్ సీఐ సీతారామయ్య, మార్టూరు సీఐ రాజశేఖరరెడ్డి,చీరాల రూరల్ సీఐ సత్యన్నారాయణ సిబ్బంది పాల్గొన్నారు.

రైతులపై కాల్పులకు నిరసనగా సీపీఐ, సీపీఎం ధర్నా

విశాలాంధ్ర-మార్కాపురం : తమ సమస్యలపై ఢిల్లీ సరిహద్దుల్లో ఉద్యమిస్తున్న రైతుల పై కాల్పులు జరిపిన బిజెపి ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఏపీ రైతు సంఘం, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా నినాదాలుచేశారు. అనంతరం సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మార్కాపురం నియోజకవర్గ కార్యదర్శి అందే నాసరయ్య, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్ కె ఖాసీం, ఏపీ రైతు సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పివి కొండయ్య, వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి గుమ్మ బాలనాగయ్య, నాయకులు రూబేన్, తిరుపతిరెడ్డి,సిపిఐ మండల కార్యదర్శి కోటేశ్వరరావు, నాయకులు వెంకటరెడ్డి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

సిద్ధం సభకు తరలి రావాలి

విశాలాంధ్ర-పామూరు : మార్చి మూడో తేదీన జరుగు సిద్ధం సభను విజయవంతం చేయాలని వైసిపి సీనియర్ నాయకులు కల్లూరు రామిరెడ్డి రాంబాబులు పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని అయ్యన్నకోట, అయ్యవారిపల్లి, బోడవాడ తదితర గ్రామాలలో వైసిపి నాయకులను కార్యకర్తలను కలుసుకొని చర్చించారు. గ్రామస్తులతో పాటు మండల వైసిపి నాయకులు విజయభాస్కర్ రెడ్డి, కొండారెడ్డి పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలులో వలంటీర్ల కృషి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకు అందచేయటంలో వాలంటీర్లదే ప్రశంసనీయమైన పాత్ర అని అందుకే ప్రభుత్వం సంక్షేమ పథకాల విజయం వాలంటీర్లదేనని మండల ఎంపీపీ గాయం సావిత్రి అన్నారు.మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు సోమవారం ఉత్తమ సేవలందించిన వాలంటీర్లకు మండల ఎంపీపీ గాయం సావిత్రి చేతులమీదుగా సన్మానం చేసి ప్రశంస పత్రాలు అందజేశారు. మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి,సింగిల్ విండో చైర్మన్ యక్కంటి శ్రీనివాసు లురెడ్డి, నందనవనం ఎంపీటీసీ సూరిశెట్టి నారాయణ స్వామి, ఏఎంసీ మార్కెట్ డైరెక్టర్ కస్తాల బాలాజీ,మండల మహిళా అధ్యక్షురాలు కస్తాల బేబీ, సర్పంచ్ భవనం కృష్ణారెడ్డి, సర్పంచ్ సానికొమ్ము మధుసూదన్ రెడ్డి,సర్పంచ్ కత్తి రాజారావు,గురు ప్రసాద్, ఆదినారాయణరెడ్డి,అధికారులు పాల్గొన్నారు.

ఫిర్యాదులు త్వరితగతిన పరిష్కరించాలి

విశాలాంధ్ర - బాపట్ల : ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని అడిషనల్ ఎస్పీ పి.మహేష్ అన్నారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల అర్జీలను స్వీకరించి వారితో మాట్లాడి వారి సమస్యల పూర్వాపరాలను అడిగి తెలుసుకొని, వాటిని చట్టపరిధిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఫిర్యాదులపై సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి ఫిర్యాదులన్నింటిపై చట్టప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ స్పందన కార్యక్రమంలో స్పందన సెల్ ఇన్స్పెక్టర్ సిహెచ్. సింగయ్య స్పందన ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్ల అభివృద్ధి పనులకు శ్రీకారం

విశాలాంధ్ర-మార్కాపురం : పశ్చిమ ప్రకాశంలోని పలు రైల్వేస్టేషన్ల అభివృద్ధికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ చర్యలు తీసుకుంటున్నట్లు మార్కాపురానికి చెందిన రైల్వే డీఆర్యూసీసీ సభ్యుడు ఆర్.కె. జె. నరసింహం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 26వ తేదీన దేశవ్యాప్తంగా ఉన్న పలు రైల్వే స్టేషన్లల్లో జరుగు అభివృద్ధి పనులకు వర్చువల్గా శంకుస్థాపన కార్యక్రమం చేపట్టను న్నట్లు ఆయన చెప్పారు. మార్కాపురం రైల్వేస్టేషన్లో ప్రయాణికులకు సౌకర్యాల కల్పనతో పాటు పలు అభివృద్ధి పనులు చేపట్టడానికి రూ.21.50 కోట్లు నిధులు మంజూరు చేశారని, కంభం రైల్వేస్టేషన్కు రూ.11.72 కోట్లు, గిద్దలూరు రైల్వేస్టేషన్కు రూ.11.72 కోట్లు నిధులు విడుదల చేసినట్లు తెలిపారు.

క్రీడాకారిణిలకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : నంద్యాలలో జరిగిన త్రైక్వాండో పోటీలలో చీరాలకు చెందిన నలుగురు క్రీడాకారిణిలు భానురేఖ,సాయి ప్రియ, మల్లేశ్వరమ్మ, వినీతలు గోల్డ్ మెడల్స్ సాధించారు. ఈనెల 27 నుండి మార్చి 1వ తేది వరకు పాండిచ్చేరిలో జరుగనున్న క్రీడా పోటీలలో పాల్గొనటానికి ఖర్చుల నిమిత్తం, రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల సభ్యులు వారికి రూ. 8500లు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మామిడాల శ్రీనివాసరావు, చీరాల కృష్ణమూర్తి, పోలుదాసు రామకృష్ణ, బండారుపల్లి హేమంత్ కుమార్, దోగుపర్తి వెంకట సురేష్, కోచ్ సలావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్ అండర్ పాస్ ప్రారంభం

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మండలంలోని ఉప్పుగుండూరు, పెద్దగంజాం గ్రామాల మధ్య ఉన్న రైల్వే అండర్పాసును సోమవారం ప్రధానమంత్రి మోదీ వర్చువల్గా ప్రారంభించారు. దేశవ్యాప్తంగా 1500 అండర్ పాస్లు ప్రారంభించి జాతికి అంకితం చేసే క్రమంలో భాగంగా ఈ అండర్పాస్ను ప్రారంభించారు. అధికారులు, చిన్నగంజాం మండల అధ్యక్షులు నాగేశ్వర్ రెడ్డి, నీలాయపాలెం గ్రామ సర్పంచ్, కొంజేటి సురేష్ బాబు, మాదాసు నాగేశ్వరరావు, వజ్రం బాబు బిజెపి గ్రామ అధ్యక్షుడు రంగయ్య పంతులు పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు. రైల్వే స్టేషన్లో సమస్యలపై పెద్దగంజాం పంచాయితీ సర్పంచ్ ఎన్.కృష్ణ, చిన్నగంజాం మండల అధ్యక్షులు నాగేశ్వర రెడ్డి అధికారులకు వినతిపత్రం అందజేశారు. రైల్వే అండర్పాస్ వద్ద నీరు నిలుస్తోందని, డ్రైనేజీ కోసం తగు ఏర్పాట్లు చేయాలని కోరారు.

పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలి: కలెక్టర్

విశాలాంధ్ర-ఒంగోలు : తొలిసారిగా కామన్ ఎగ్జామ్స్ రాస్తున్న విద్యార్థులలో పరీక్షల వ్యవస్థపట్ల విశ్వాసం కలిగేలా పరీక్షల నిర్వహణ పకడ్బందీగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్ దినేష్ కుమార్ స్పష్టం చేశారు. ఏ దశలోనూ ఎలాంటి ఉల్లంఘనలు జరుగకుండా పరీక్షలు నిర్వహించాల్సిన బాధ్యత ఉందన్నారు. పదో తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణపై చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లకు సోమవారం స్థానిక జడ్పీ సమావేశ మందిరంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరీక్షలు లోపరహితంగా నిర్వహించడం ద్వారానే తమ భవిష్యత్తుపై విద్యార్థులకు విశ్వాసం కలుగుతుందన్నారు. తద్వారా ఈ పోటీ ప్రపంచంలో ఏ విధంగా రాణించాలో వారిలో అవగాహన వస్తుందన్నారు. పరీక్షా విధులలో పాల్గొన్న సిబ్బంది తమకు నిర్దేశించిన మార్గదర్శకాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పదోతరగతి పరీక్షా ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో ప్రకాశం జిల్లా మంచి అత్యధిక మంది టాపర్స్ ఉండేలా విద్యార్థులను సన్నద్ధం చేయాలని దిశా నిర్దేశం చేశారు. మాల్ ప్రాక్టీస్కు పాల్పడితే భవిష్యత్తు దెబ్బతింటుందని, చట్టపరమైన చర్యలను కూడా ఎదుర్కోవలసి ఉంటుందని విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు వివరించాలని కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. జిల్లా స్పెషల్ అబ్జర్వర్ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ గత ఏడాది పబ్లిక్ పరీక్షలను సమర్థవంతంగా జిల్లా యంత్రాంగం నిర్వహించిందని, అదే స్ఫూర్తితో ఈ ఏడాది కూడా నిర్వహించి మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డి.ఈ.ఓ. శ్రీమతి వి.సుభద్ర, డిప్యూటీ ఓ ఆవిత రోజ్ రాణి, జిల్లా కామన్ బోర్డు పరీక్షల కార్యదర్శి వై.వెంకట్రావు, జిల్లా ఓపన్ స్కూల్ కో-ఆర్డినేటర్ శ్రీనివాసరెడ్డి, ఒంగోలు ఎం.ఈ.ఓ. కిషోర్ బాబు పాల్గొన్నారు.

కంభం రైల్వే స్టేషన్‌కు మహర్దశ

విశాలాంధ్ర-కంభం : రాష్ట్రంలో ముఖ్యమైన రైల్వే స్టేషన్లలో ఒక్కటైన కంభం స్టేషన్ పెరుగుతున్న రైలు వినియోగదారుల అవసరాలు తీర్చే ఉద్దేశంతో అమృత్ స్టేషన్ పథకం కింద ఎంపిక చేశారు. గడిచిన ఎన్నో ఏళ్లుగా స్టేషన్ ప్రయాణికుల రద్దీలో మరియు రైళ్ల రాకపోకల నిర్వహణలో గణనీయమైన వృద్ధిని సాధించింది, దినదినాభివృద్ధి చెందుతున్న రైల్వే కూడలిగా రూపుదిద్దుకున్న, ఈ రేల్వేస్టేషన్ కంభం ప్రజల సౌకర్యార్థం దాదాపు రూ.11.70 కోట్లు వ్యయంతో అమృత్ భారత్ స్కీమ్ కింద అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక సిద్ధమైంది, దీర్ఘకాలిక ప్రణాళికలో భాగంగా, ఈ రైల్వే స్టేషన్ ప్రధాన ద్వారంతో పాటు, ప్రయాణ ప్రాంగణం, ట్రాఫిక్ వసతులు, వెయిటింగ్ గదులు, ప్రయాణికులకు అణువుగా ఉండే సమాచార సూచికలు, వృద్ధి చేశారు. ఈ రైల్వే స్టేషన్ అమృత్ పథకం ప్రకారం పూర్తిగా అభివృద్ధి చేయబడిన తరువాత సదుపాయాల పరంగా నూతనత్వంతో ఉత్తమ శ్రేణి రైల్వే స్టేషన్గా రూపాంతరం చెందనుంది.

వైసీపీ గెలుపునకు కృషి చేస్తా: చౌటూరి రమేష్

విశాలాంధ్ర - చెరుకుపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ఎస్టీల సంక్షేమానికి అనేక పథకాలను ప్రవేశపెట్టి వారి అభివృద్ధికి కృషిచేస్తుందని వైఎస్ఆర్సిపి ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి చౌటూరి రమేష్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా సీఎం తనను నియమించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. తనను గుర్తించి ఇంతటి గురుతర బాధ్యతను అప్పగించిన పార్టీ అభివృద్ధికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానన్నారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణారావును, రేపల్లె వైసీపీ ఇంచార్జ్ ఈవురి గణేషును కలిసి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో రెండవసారి జగన్మోహన్ రెడ్డి సీఎంగా రేపల్లె నియోజకవర్గంలో గణేష్ను గెలిపించుకుంటామని అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న యానాదుల సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తలపల సాంబయ్య చౌటూరి గోపి, తుపాకుల సురేష్, కోనేటి సంజీవులు పాల్గొన్నారు.

సీఎం దృష్టికి ఉద్యోగుల సమస్యలు: శ్రీనివాసరావు

విశాలాంధ్ర-మార్కాపురం : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ మీటింగులో, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనెడ్డి దష్టికి తీసుకెళ్లామని ఏపీ ఎన్జీఓ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బండి శ్రీనివాసరావు తెలిపారు. త్వరలో అవి పరిష్కారమవుతాయన్నారు. సోమవారం మార్కాపురం పట్టణంలో అసోషియేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన కాంప్లెక్సు భవనాన్ని ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళా ఉద్యోగుల సమస్యలను కూడా ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లామని, వైద్యారోగ్య శాఖలో పని చేస్తున్న ఉద్యోగులకు ప్రత్యేక అలవెన్సు. సీపీఎస్ సమస్యలను ఛీఫ్ సెక్రెటరీ దష్టికి తీసుకెళ్లామని అన్నారు. ఇప్పటికే జీపీఎఫ్కు సంబంధించి 70 కోట్లు, సీపీఎస్కు సంబంధించి 100 కోట్లు, మెడికల్ బిల్లులకు సంబంధించి 40 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం క్లియర్ చేస్తుందని అన్నారు. మార్చి నెలాఖరుకు అన్నీ క్లియర్ అవుతాయన్నారు. 11వ పీఆర్సీ అరియర్స్, రెండు డీఎలు, సరండర్ లీవులు, మెడికల్ బిల్లులను ఇవ్వాలని కోరామన్నారు. దీనిపై మంత్రుల బృందం కసరత్తు చేస్తోందన్నారు. త్వరలో వీఆర్సీ ప్రయోజనాలను కల్పించేలా కమీషన్ స్పీడుగా పనిచేసేందుకు చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం తెలిపిందన్నారు. అసోసియేషన్ ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో రాజీ పడటం లేదని తాము తొత్తుగా వ్యవహరిస్తున్నారని కొంతమంది విమర్శించడంలో నిజం లేదన్నారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని చెప్పడంతోనే తాము ఛలో విజయవాడ కార్యక్రమాన్ని వాయిదా వేశామన్నారు. అసోషియేషన్ భవనాల నిర్మాణానికి జిల్లాలో తనవంతు సహకారం అందిస్తానన్నారు. రాష్ట్ర కార్యదర్శి శివారెడ్డి, జిల్లా అధ్యక్షులు శరత్, మార్కాపురం తాలూకా అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ శ్రీనివాసశాస్త్రీ, వి శ్రీనివాస్, మహిళ వింగ్ కన్వీనర్ మాధవి, గిద్దలూరు, కంభం అధ్యక్షులు నరేష్, రాధాకష్ణ పాల్గొన్నారు.

150 మందికి ఉచిత కంటి పరీక్షలు

విశాలాంధ్ర- టంగుటూరు: రావూరి వినీల 37వ జయంతి సందర్భంగా సోమవారం స్థానిక బ్రహ్మంగారి గుడి ఆవరణలో రావూరి వినీల మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గుంటూరు శంకర కంటి ఆసుపత్రి వారి సహకారంతో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. 150మందికి కంటి పరీక్షలు నిర్వహించగా వారిలో 78మందికి శుక్లానికి ఆపరేషన్ అవసరముందని వైద్యులు గుర్తించారు. వారందరిని ఆసుపత్రి వారి బస్సులో గుంటూరు ఆసుపత్రికి తరలించారు. ఆపరేషన్ అనంతరం వారందరిని టంగుటూరులోని వారి ఇళ్ల వద్ద వదిలిపెడ్తారని ఫౌండేషన్ ఛైర్మన్ రావూరి తిరుమల రాధాకృష్ణ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో శంకర కంటి ఆసుపత్రి వైద్యులు రావూరి చంద్రశేఖర్, మురళీకృష్ణారెడ్డి, కావ్య, సిబ్బంది రాజ్‌కుమార్, వినీల ఫౌండేషన్ సభ్యులు రావూరి రమేష్‌బాబు, గోపిసాయికృష్ణ, బైసాని సుబ్బారావు, ప్రసాద్, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

తెగుళ్లపై రైతులు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - చెరుకుపల్లి : వేరుశనగ పంటను ఆశించే తిక్క ఆకు మచ్చ తెగులు పట్ల రైతులు తగు జాగ్రత్తలు తీసుకో వాలని మండల వ్యవసాయ అధికారి టి.బాలాజీ గంగాధర్ అన్నారు. సోమవారం ఆయన మండలంలోని వేరుశెనగ పంట పొలాలను సందర్శించి రైతులకు పలు సూచనలు సలహాలు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చెక్క ఆకుమచ్చ తెగులు పంట వేసిన 30 రోజుల నుండి కనిపిస్తుందన్నారు. ఈ మచ్చలు కొంచెం గుండ్రంగా ఉండి ఆకు పైభాగాన ముదురు గోధుమ రంగు కలిగి ఉంటాయన్నారు.ఆలస్యంగా వచ్చే ఆకుమచ్చ తెగులు మచ్చలు చిన్నవిగా గుండ్రంగా ఉండి ఆకు అడుగుభాగాన నల్లని రంగు కలిగి ఉంటాయ న్నారు.కాండం మీద ఆకు కాడల మీద ఊడల మీద కూడా మచ్చలు ఏర్పడతాయి అన్నారు.తెగులు కనిపించిన వెంటనే ఎకరాకు మాన్కోజెబ్ 400 గ్రాములు,కార్బెండజోమ్ 200 గ్రాములు లేదా క్లోరో దానోనిల్ 400 గ్రాములు లేదా హెక్సా కొనజోల్ 400 మిల్లీలీటర్లు 200 లీటర్ల నీటిలో కలిపి మొదటిసారి 15 రోజుల తర్వాత రెండవ సారి పిచికారి చేసి తెగుళ్లను అరికట్టవచ్చున్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు దాసరి మాధవి,పులిగడ్డ ప్రియాంక,గ్రామ వ్యవసాయ సహాయకులు,రైతులు పాల్గొన్నారు.

సామాజిక న్యాయం వైసీపీతోనే..

విశాలాంధ్ర-తాళ్లూరు : అన్ని వర్గాల ప్రజలకు సమాన సామాజిక న్యాయం వైసీపీతోనే సాధ్యమని మాజీ శాసన సభ్యులు దర్శి నియోజక వర్గ వైసిపి అభ్యర్థి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి అన్నారు. మన ఊరు మన శివన్న అనే కార్యక్రమంలో భాగంగా సోమవారం డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, ప్రకాశం జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, శివ ప్రసాద్ రెడ్డి సతీమణి బూచేపల్లి నందిని రెడ్డి తదితరులు మండలంలోని వెలుగు వారి పాలెం గ్రామంలో ప్రచార కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ 2004వ సంవత్సరం నుండి దివంగత నేత బూచేపల్లి సుబ్బారెడ్డి నుండి తమ కాలం వరకు కూడా వైయస్ కుటుంబ అడుగుజాడల్లో నడుస్తూ ప్రజలకు సేవ చేసామని అన్నారు. అవినీతి రహితమైన తమ నాయకత్వాన్ని గుర్తించి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దర్శి అసెంబ్లీ టికెట్లు అందించి దర్శి ప్రజలకు సేవ చేసుకునే భాగ్యం కల్పించారని వైసీపీ నాయకులు కార్యకర్తలు, సైనికుల్లా పనిచేసి దర్శి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా తనను, ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని గెలిపించి జగన్మోహన్ రెడ్డిని తిరిగి సీఎంను చేయాలని ఆయన కోరారు.

వాలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శం

విశాలాంధ్ర-పీసీపల్లి : వాలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శమని, వారు చేస్తున్న సేవలు అభినందనీయమని ఇంచార్జ్ ఎంపీడీవో డీవీ రమణారెడ్డి, ఎంపీపీ అత్యాల జఫన్య, జడ్పీటీసీ పెద్దిరెడ్డి లక్ష్మీకాంతం, పీఏసీఎస్ చైర్మన్ జయరామిరెడ్డి అన్నారు. సోమవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహించిన వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ నవరత్నాలు సంక్షేమ పథకాలు వందశాతం పేద ప్రజలకు విజయవంతంగా అందుతున్నాయంటే అది వాలంటీర్లవల్లనేనన్నారు. అనంతరం ఆయన చేతుల మీదుగా సేవావజ్ర, సేవారత్న, సేవామిత్ర అవార్డులకు ఎంపికైన వాలంటీర్లను ఘనంగా సన్మానించి అవార్డులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎంపీటీసీ భూమిరెడ్డి కొండారెడ్డి, సర్పంచులు మండల కన్వీనర్ బొర్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బ్రెయిన్ స్ట్రోక్‌తో ఆర్మీ జవాన్ మృతి

విశాలాంధ్ర-కొమ రోలు : మండలం లోని అల్లినగరం గ్రామానికి చెందిన షేక్ అలీ (34) బ్రెయిన్ స్ట్రోక్ తో విధులు నిర్వహిస్తూ మృతి చెందారు. వీరు పూనే ఆర్మీ క్యాంప్‌లో విధులు నిర్వహిస్తున్నారు. షేక్ అలీ అక్బర్ శనివారం మృతి చెందగా ప్రత్యేక వాహనంలో ఆర్మీ అధికారులు ఆదివారం మృతదేహాన్ని స్వగ్రామమైన అల్లినగరం గ్రామానికి తీసుకొచ్చారు. ఆర్మీ అధికారులు అధికారిక లాంచనాలతో జాతీయ పతాకంతో నివాళి అర్పించి, మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించారు.

అలీ మృతదేహానికి కామూరి నివాళి

విశాలాంధ్ర-కొమరోలు : అల్లినగరం గ్రామానికి చెందిన షేక్ అలీ అక్బర్ బ్రెయిన్ స్ట్రోక్‌తో పూణే ఆసుపత్రిలో మృతి చెందిన విషయం తెలుసుకున్న గిద్దలూరు నియోజకవర్గ వైసిపి నాయకులు కామూరి రమణారెడ్డి అలీ స్వగ్రామమైన అల్లి నగరం గ్రామానికి వెళ్లి అలీ మృతదేహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమణారెడ్డి వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి సానుభూతి తెలిపారు. వీరి వెంట వైసిపి నాయకులు రామ్ నారాయణరెడ్డి, అక్కి పుల్లారెడ్డి ఉన్నారు.

విద్యార్థులకు పౌష్టికాహారం అందజేత

విశాలాంధ్ర-పర్చూరు: రోటరీ ఆధ్వర్యంలో మండలంలోని నాగులపాలెంలో గల బధిరుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పరీక్షల దృష్ట్యా పౌష్టికాహారంను 40 రోజులు అందించే కార్యక్రమాన్ని సోమవారం రోటరీ అధ్యక్షులు నాగభైరు శ్రీనివాసరావు ప్రారంభించారు. బధిర విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఉమాదేవి, కార్యదర్శి పంబి సదానందరెడ్డి, ప్రతినిధులు కోమటి ఆంజనేయులు, కోడూరి సుబ్రహ్మణ్యాచారి, పాబోలు వెంకన్న, ఉపాధ్యాయులు ఉన్నారు.

స్పందన ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించాలి: ఎస్పీ

విశాలాంధ్ర-ఒంగోలు : ఫిర్యాదులపై చట్ట ప్రకారం విచారణ జరిపి త్వరితగతిన న్యాయం అందించేలా కృషి చేయాలని జిల్లా ఎస్పీ పరమేశ్వర రెడ్డి ఆదేశించారు. ప్రజల నుండి వచ్చే వివిధ రకాల స్పందన ఫిర్యాదులను సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల వ్రాతపూర్వక అర్జీలను ఆయన స్వీకరించి వారితో ముఖాముఖీ మాట్లాడి వారి ఫిర్యాదుల గురించి సమగ్రంగా అడిగి తెలుసుకుని, వాటిని చట్టపరిధిలో సత్వరం పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఆయా ఫిర్యాదులపై సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి త్వరితగతిన న్యాయం అందించేలా కృషి చేయాలని ఆదేశించారు. ప్రజలు వారు ఎదుర్కొంటున్న సమస్యలపై ధైర్యంగా వచ్చి ఫిర్యాదు చేస్తే, వాటిపై చట్టప్రకారం విచారణ జరిపి పరిష్కారం అందించడానికి పోలీసుశాఖ ఎల్లవేళలా సిద్ధంగా ఉంటుందన్నారు. ఈ స్పందన కార్యక్రమంలో కుటుంబ కలహాలు, భర్త/అత్తారింటి వేధింపులు, భూ వివాదాలు, జాబ్ మోసాలు మరియు ఇతర సమస్యల గురించి ప్రజలు వినతులను ఇచ్చారు. వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ఇలా ఉన్నాయి. తక్కువ ధరలో బంగారం తెప్పించి ఇప్పిస్తామని కనిగిరి మండలానికి చెందిన ఒక మహిళ తనను బాగా నమ్మబలికి రూ.8,25,000 డబ్బులు తీసుకొని బంగారం ఇవ్వకపోగా, తీసుకున్న డబ్బులు అడుగు తుంటే 2 లక్షల రూపాయలు చెల్లించినట్లు, మిగతా డబ్బులు ఇవ్వకుండా మోసం చేసిందని పెద్ద చెర్లోపల్లి మండలానికి చెందిన ఒక మహిళా ఫిర్యాదు చేశారు. తనకు ఆరోగ్య శాఖలో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికి తాళ్లూరు మండలానికి చెందిన షరీఫ్ అనే వ్యక్తి తన వద్ద నుండి రూ.50,000 తీసుకున్నాడని, ఉద్యోగం ఇప్పించకపోగా డబ్బులు అడుగుతుంటే ఇవ్వడంలేదని ఒంగోలు, సమతానగర్‌కు చెందిన ఒక మహిళ ఫిర్యాదు చేశారు.

నిబంధనలు పాటిస్తూ.. విధులు నిర్వహించాలి

విశాలాంధ్ర-పర్చూరు: నియోజకవర్గంలోని బూత్ స్థాయి అధికారులు(బీఎల్ఓలు) ఎన్నికల నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాలని నియోజకవర్గ ఎలక్టోరల్ నమోదు అధికారి (ఈఆర్ఓ) కె.వెంకటేశ్వర్లు తెలిపారు. స్థానిక రాజ్యలక్ష్మీ గార్డెన్స్‌లో సోమవారం నియోజక వర్గంలోని పర్చూరు, కారంచేడు, చినగంజాం, ఇంకొల్లు, యద్దనపూడి, మార్టూరు మండలాలలోని బీఎల్ఓలకు ఎన్నికల నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈఆర్ఓ మాట్లాడుతూ ఎన్నికల ప్రకటన వచ్చే వరకు నియోజకవర్గంలోని 295 పోలింగ్ కేంద్రాల పరిధిలో బీఎల్ఓలు ఫారం 6,7,8 దరఖాస్తుల విచారణలో అప్రమత్తంగా వ్యవహ రిస్తూ విధులు నిర్వహించాలని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఓటుహక్కు కల్పించాలని, ఫారం 7 దరఖాస్తులపై విచారణ నిశితంగా పరిశీలించి నివేది కను జిల్లా పాలనాధికారికి అందించాలని, తదుపరి సీఈఓ అనుమతితో ఓటును తొలిగించటం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద సౌకర్యాలను సమగ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, అవాంఛనీయ సంఘటనలు జరిగే అవకాశమున్న ఎడల ఏఈఆర్ఓలకు సమాచారం అందించాలని, పోలింగ్ కేంద్రాల వద్దకు పరిశీలనకు వచ్చే అధికారులకు బిఎల్ఓలు సహకారం అందించాలని ఈఆర్ఓ వెంకటేశ్వర్లు సూచించారు. కార్యక్రమంలో ఏఈఆర్ఓలు సిహెచ్ సుబ్బయ్య(పర్చూరు), పి.ప్రమీలా(ఇంకొల్లు), ఆరు మండలాల బిఎల్ఓలు ఉన్నారు.

వైసీపీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర-టంగుటూరు: కొండపి రోడ్డులోని సూదనగుంట నారాయణ కంపెనీ ఆవరణలో ఆదివారం సాయంత్రం సోమపల్లి మురళీకృష్ణ ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమేళనం ఏర్పాటుచేశారు. కార్యక్రమానికి టంగుటూరులోని అంబేద్కర్‌నగర్, పోతుల చెంచయ్య వెస్ట్‌కాలనీ, బుచ్చిరాజుపాలెం, వాణినగర్, వెంకటాయపాలెం, పోతుల చెంచయ్య ఈస్ట్‌కాలనీల నుండి కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా సూదనగుంట నారాయణరావు, సూదనగుంట శ్రీహరి రావు హాజరయ్యారు. ఆత్మీయసమ్మేళనం కార్యక్రమానికి వచ్చిన కార్యకర్తలకు వచ్చే ఎన్నికలలో కొండపి నియోజకవర్గంలో వైసీపీ జెండా ఎగురవేయాలని, పార్టీ గెలుపుకోసం ప్రతిఒక్క కార్యకర్త కష్టపడి పనిచేయాలని సూదనగుంట నారాయణరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వరుణ్, కోఆప్షన్ సభ్యులు ఎస్.కె.నజీర్, సచివాలయ కన్వీనర్ పులిచర్ల కోటయ్య, కసుమల ధర్మేంద్ర, హరీష్, ఏడుకొండలు, వెంకటరమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

న్యాయ సాధన సభ విజయవంతం

విశాలాంధ్ర-పామూరు : అనంతపురంలో సోమవారం జరిగిన న్యాయ సాధన సభ విజయవంతమైందని పీసీసీ సభ్యులు పిల్లి వేంకటేశ్వరరెడ్డి తెలిపారు. అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి నాయకత్వంలో భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ముఖ్యఅతిథిలుగా హాజర య్యారు. సభకు కాంగ్రెస్ శ్రేణులతో పాటు రాష్ట్ర సీపీఐ. సీపీఎం కార్యకర్తలు కూడా వచ్చి పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గాయపడిన వ్యక్తికి పరామర్శ

విశాలాంధ్ర-కొమరోలు : మండలం లోని తాతిరెడ్డిపల్లి గ్రామంలో సి.పి. రోశయ్య, సిపి రామయ్యకి గత వారంలో గిద్దలూరు రాచర్ల మార్గ మధ్యలో యక్సిడెంట్ అయి ఒకరికి కాలు విరగడం ఒకరికి తలకు గాయాలు ఇద్దరికీ నరసరావుపేట ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకొని ఇంటికి వచ్చారు. విషయం తెలుసుకున్న మండల సేవాదళ్ కన్వీనర్ డాక్టర్ దివాన్ భాష, వైఎస్ఆర్సిపి రాష్ట్ర మహిళా కార్యదర్శి జి.విలిజిబిట్ రాణి, తిరుమల వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకు న్నారు. వారు మాట్లాడుతూ గిద్దలూరు ఇంచార్జ్ మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జున రెడ్డి దృష్టికి తీసుకొని పోయి సీఎం సహాయ నిధి నుంచి సహాయమందేలా చూస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కామూరిని కలిసిన దేవస్థానం కమిటీ సభ్యులు

విశాలాంధ్ర-కొమరోలు : గిద్దలూరు మండలం కృష్ణం శెట్టిపల్లి గ్రామ సమీపంలోని భీమా లింగేశ్వర స్వామి దేవస్థానం కమిటీ సభ్యులు సోమవారం వైసీపీ నాయకులు మనోజ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కామూరి రమణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో వారు ఘనంగా సన్మానించారు. మార్చి 8న మహాశివరాత్రిని పురస్కరించుకొని భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టాలని ఆయనకు విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తి మేరకు అన్నదాన కార్యక్రమానికి దాతగా వ్యవహరిస్తానని కామూరి వెల్లడించారు.

నాగార్జునరెడ్డి గెలుపునకు జగనన్నా దళిత సేన ప్రచారం

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని గోపాలునిపల్లె గ్రామపంచాయతీలోని గిద్దలూరు ఇంచార్జ్, మార్కాపురం శాసనసభ్యులు కుందురు నాగార్జున రెడ్డి గెలుపు కోసం జగనన్నా మండల దళిత సేన కొమరోలు మండలంలోని అన్ని గ్రామంలో ఎస్సీ పాలెం ఇంటికి తిరిగి ఆయనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొమరోలు 3 ఎంపీటీసీ నాగదాసరి తిరుపతి రాజు, సర్పంచ్, మాజీ ఎంపీపీ ఓబయ్య, మాజీ ఎంపీపీ కె.బాలసౌరి బూదాల సతీష్, దాసరి భాస్కర్, కూరటి చిన్నకేశవులు, పవన్, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాలాజీని కలిసిన ముస్లిం సంఘం ప్రతినిధులు

విశాలాంధ్ర-పర్చూరు: పర్చూరు వైసీపీ ఇన్‌చార్జి యడం బాలాజీని చీరాలలోని క్యాంపు కార్యాలయంలో ముస్లిం సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ షకీల్ అహ్మద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ మీర్జాబాబు మర్యాద పూర్వకంగా కలిసి పూలగుచ్ఛాన్ని అందించి అభినందనలు తెలిపారు. వీరివెంట సంఘం ప్రతినిధులు ఉన్నారు.

టీడీపీలో చేరిన నియాజీ

విశాలాంధ్ర - పిట్లవానిపాలెం : తెలుగుదేశం పార్టీ విధివిధానాలు నచ్చి మండలంలోని చందోలు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,దక్షిణ మధ్య రైల్వే మాజీ బోర్డు మెంబర్ షేక్ నియాజీ బాపట్ల నియోజకవర్గ టీడీపీ-జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో సోమవారం టీడీపీలో చేరారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చంద్రబాబు సూచించారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి టీడీపీలో ఎప్పుడూ తగిన గుర్తింపు ఉంటుందని, రాబోయేది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమేనని చంద్రబాబు తెలిపారన్నారు. అందరూ కష్టపడి పనిచేసి టీడీపీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చుకుందామని చెప్పారన్నారు.

సిద్ధం సభ జయప్రదం చేయండి

విశాలాంధ్ర-దర్శి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సిద్ధం సభ జయప్రదం చేయాలని ఇన్చార్జ్ డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రజా సంక్షేమ ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఈ నెల మూడో తేదీన మేదరమెట్ల వద్ద నిర్వహించే సిద్ధం సభకు నియోజకవర్గంలోని ఐదు మండలాల నుండి 30 వేలకు పైచిలుకు ప్రజలు తరలిరావాలని ఆయన అన్నారు. బూచేపల్లి వెంకయ్య మాట్లాడుతూ వైసీపీ ప్రజల పార్టీ అన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి పార్టీ కార్యకర్తలు నాయకులు ఈ సభకు తరలిరావాలని అన్నారు. ఐదు మండలాల సమన్వయకర్తలు ఏం సి చైర్మన్ లు వైసిపి కార్యకర్తలు నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే..



విశాలాంధ్ర - చీరాల : రాష్ట్రం అభివృద్ధి చెందా లంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని టీడీపీ పట్టణాధ్యక్షుడు గజవల్లి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం చీరాల గడియార స్తంభం వద్ద వీరరాఘవ స్వామి గుడి వద్ద తెలుగుదేశం పట్టణాధ్యక్షుడు గజవల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గజవల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ చీరాల అసెంబ్లీ టికెట్ మద్దులూరి మాల కొండ య్యకు కేటాయించారని పని పాట లేని వారు అదే పనిగా టీడీపీపై చేస్తున్న దుష్ప్రచారాలు మానుకోవాలన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా నిలబడేది, గెలవబోయేది కొండయ్యేనని దుష్ప్రచారాలు టీడీపీ కార్యకర్తలు నమ్మవద్ద న్నారు. గతంలో చీరాల నియోజకవర్గ పరిస్థితులను బట్టి ఒక పెద్దాయనను తీసుకొచ్చి గెలిపించింది చంద్రబాబేనని గెలిపిం చాక ఆ పెద్దాయన పార్టీ వీడి పోయారన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగం పోవాలన్నా, యువతకు ఉపాధి అవకాశాలు రావాలన్న అనుభవజ్ఞులైన చంద్రబాబు అధికారంలోకి రావాల న్నారు. జనసేన నాయకులు అలా శ్రీధర్ మాట్లాడుతూ జనసేన టీడీపీ పొత్తులో భాగంగా అసెంబ్లీ సీటు ఎవరికి కేటాయించిన వారి గెలుపుకు జనసేన కృషి చేస్తుందని, ప్రతి జనసైనికుడు అభ్యర్థి గెలుపుకోసం కృషి చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో కొండ్రుబాబ్జి,లావేటి శ్రీనివాస తేజ,మస్తానమ్మ,కుంచాల వీరాంజనేయులు, శామ్యూ ల్, నరాల తిరుపతి నాయుడు,పల్లగోర్ల మస్తానరావు, గుంటి గాంధీ,మోహన్ గౌడ్,వంశీ,పాకల పాండు పాల్గొన్నారు.

అభివృద్ధే ధ్యేయం: మంత్రి సురేష్

విశాలాంధ్ర-శింగరాయకొండ : అభివృద్ధే ధ్యేయంగా జగన్ ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి, కొండేపి నియో జకవర్గ ఇన్చార్జి ఆదిమూలపు సురేష్ అన్నారు. సోమవారం పాత శింగరాయకొండ పంచాయతీలో ఏర్పాటు చేసిన పల్లెపల్లెకు సురేష్ అన్న కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మొట్టమొదటగా పాతశింగరాయ కొండకు విచ్చేసిన సందర్భంగా ఆయనకు ఘన స్వాగతం పలికారు. ముందుగా శ్రీవరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఆర్‌బికె, ఆరోగ్యో కంద్రం, సచివాలయాలను ప్రారంభించారు. అనం తరం పల్లెపల్లెకు సురేష్ అన్న కార్యక్రమంలో భాగంగా ఎస్టీ కాలనీ, ఎస్సీ కాలనీ, బీసీ కాలనీ, బాలిరెడ్డి నగర్, మల్లికార్జున్ నగర్, గౌడుగట్లపాలెం గ్రామాల్లో ఆయన పర్యటించారు. అనంతరం మాట్లా డుతూ గ్రామాల్లో ఎలాంటి సమస్య ఉన్న స్వయంగా నా దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సామంతుల రవికుమార్‌రెడ్డి, ఎంపీటీసీ ఝాన్సీరాణి, సర్పంచి రాజ్యలక్ష్మి, సచివా లయ కన్వీనర్ సాయికోటి, నాయకులు దాసరి శేషయ్య, గాలి బాలాజీ, జాలయ్య, శ్రీహరి, కోటి నరసింహ, సుధాకర్, చిమట సుబ్బారావు, తాతయ్య, కోటేశ్వర రావు, భాగ్యలక్ష్మి, అహ్మద్‌బాషా పాల్గొన్నారు.

పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి: కలెక్టర్

విశాలాంధ్ర-ఒంగోలు : జిల్లాలో ఇంటర్మీడియట్, పదవతరగతి, ఓపెన్ స్కూల్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరే ట్లో ఆయన పాత్రికేయులతో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా మట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలను మార్చి 1 నుంచి మార్చి 20వ తేదీ వరకు నిర్వహిస్తారని తెలిపారు. ఈ పరీక్షలకు 44,733 మంది విద్యార్థులు హాజరవుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇందులో మొదటి సంవత్సరం 21,570 మంది, రెండవ సంవత్సరం 23,163 మంది ఉన్నారన్నారు. ఈ పరీక్షల నిర్వహణకు జిల్లాలో 69 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామ న్నారు. జిల్లాలోని 5 సమస్యాత్మక కేంద్రాలలో ప్రత్యేక నిఘాతోపాటు అదనపు బందోబస్తు ఏర్పాటు చేశామని కలెక్టర్ ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ పరీక్షలకు 69 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 69 మంది డిపార్ట్ మెంటల్ ఆఫీసర్లను, 23 మంది కస్టోడియన్లను, 43 అడిషనల్ చీఫ్ సూపరింటెండెంట్ ను నియమించామన్నారు. ఈ సమావేశంలో ఆర్.ఐ.ఓ. ప్రైమన్ విక్టర్, జిల్లా ఇంటర్మీ డియట్ విద్యాధికారి ఐ.శ్రీనివాసరావు, డి.ఈ.ఓ. శ్రీమతి వి.సుభద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఓటు వేసి గెలిపించండి.. సేవకుడిగా పాలన అందిస్తా: వేగేశన

విశాలాంధ్ర - బాపట్ల : టీడీపీ, జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా మీ ముందుకు వచ్చానని రాబోయే ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపిం చాలని టీడీపీ, జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ కోరారు. మండలంలోని వైఎస్ఆర్ నగర్, నాగేంద్రపురం, సుబ్బారెడ్డి పాలెం గ్రామాల్లో సోమవారం ఇంటింటికి తెలుగుదేశం, మీ మాట నా బాట, జనసేన టిడిపి జనబాట కార్యక్రమం నిర్వహించారు. టీడీపీ,జనసేన ఉమ్మడి మినీ మేనిఫెస్టోను వేగేశన నరేంద్రవర్మ మహిళలకు వివరించారు. అనంతరం తన గురించి వివరించే పుస్తకం చీర,చేతి సంచి ఇచ్చి ఆశీర్వదించా లని కోరారు. ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లా డుతూ రాష్ట్రం పురోగతిలో వెనకబడిపోయిందని వైసీపీ పాలనలో దౌర్జన్యాలు, దాడులతో పాలన చేశారని టీడీపీ అధికారంలోకి వస్తే చంద్రబాబు సుభిక్ష పాలన అందిస్తారని తెలిపారు. నేను చేసిన సేవ కార్యక్రమాలు చూసి ఆలోచించి తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి భారీ మెజారిటీతో తనను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు, జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

మద్యనిషేధం హామీ మరచిన జగన్: ఏలూరి

విశాలాంధ్ర - మార్టూరు : మద్య నిషేధం అమలు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన జగన్మో హన్ రెడ్డి మాట తప్పి మడమ తిప్పాడని తెదేపా బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివ రావు అన్నారు. అధికారం కోసం అమలు కాని హామీ లను గుర్తించి ప్రజలను నిండాముంచిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. గత నాలుగున్నర ఏళ్లుగా రాష్ట్రం అంధకారంలో మగ్గుతుందని రాష్ట్రంలో మళ్లీ వెలుగులు రావాలంటే ప్రగతి వెలుగుల బాటసారి చంద్రన్నతోనే సాధ్యమన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం జగన్ మద్యం రేట్లను 3 రెట్లు పెంచా డన్నారు. 57 నెలల పాలనలో సుమారు రూ .2 లక్షలు కోట్ల నాసిరకం మద్యం అమ్మి, వాటిద్వారా సమకూరిన లక్షకోట్లు ఆదాయాన్ని తాడేపల్లి ప్యాలెస్‌కు మళ్ళించా డని ఆరోపించారు. నాసిరకం మద్యం తాగిన వారిలో దాదాపు 35 లక్షల మంది ఆరోగ్యాలు దెబ్బతిని అనారో గ్యాలతో ఆసుపత్రుల పాలయ్యారని, అందులో 30 వేలమంది ప్రాణాలు కోల్పోయి వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. రాష్ట్రంలో విచ్చలవిడిగా నాసిరకం మద్యం,గంజాయి,డ్రగ్స్ బారిన పడ్డ యువత నిర్వీర్యం అయిపోతున్నారన్నారు.జగన్ రెడ్డి నాసిరకం మద్యం వల్ల అత్యాచారాలు, నేరాలు భారీగా పెరిగాయని ఆరోపించారు.రాబోయే 15 ఏళ్ళ పాటు మద్యం ఆదా యం తాకట్టు పెట్టి రూ. 40 వేల కోట్లు అప్పు తెచ్చి తాడేపల్లి ప్యాలెస్‌లో దాచుకొన్నారన్నారు.వైకాపా ప్రభు త్వం రాష్ట్రంలో 4 లక్షల బెల్టు షాపులు, మొబైల్ షాపులు పెట్టించి ప్రజల రక్తమాంసాలతో మద్యం వ్యాపారం చేస్తున్నారని మండిపడ్డారు.మద్యం షాపుల్లో నగదు లావాదేవీలు మాత్రమే చేస్తున్నారు.డిజిటల్ పేమెంట్స్ ఎందుకు అనుమతించటం లేదని ఎమ్మెల్యే ఏలూరి ప్రశ్నించారు. ఈ నాసిరకం మద్యంలో ఒక్క జగన్ మాత్రమే లక్ష కోట్ల కమిషన్ కొట్టేశారని మిగితా వైకాపా నేతలు కూడా వేల కోట్ల రూపాయిలు కొట్టేశా రన్నారు. మద్యం అక్రమ వ్యాపారం మొత్తం జగన్, పెద్దిరెడ్డి, విజయసాయిరెడ్డి సిండికేట్ ద్వారానే జరుగుతుందని విమర్శించారు. తెలుగుదేశం ప్రభుత్వం తోనే ప్రజలకు సురక్షిత పాలన సాధ్యమన్నారు.

ఉద్యోగుల సంక్షేమానికి కృషి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-మార్కాపురం : ఉద్యోగుల సంక్షేమానికి తనవంతు సహకారం అందిస్తానని గిద్దలూరు ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు తెలిపారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట ఏపీ ఎన్జీఓ హోం ప్రాంగణంలో ఏర్పాటుచేసి అమనగంటి శ్రీరాములు షాపింగ్ కాంప్లెక్సు హాలును ఎమ్మెల్యేలు ఇరువురు ఏపీఎన్జీఓ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బండి శ్రీనివాసరావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాంబాబు మాట్లాడుతూ ఉద్యోగులంటే తనకు అత్యంత గౌరవమని, తన మనసులో వారికి ప్రత్యేక స్థానం ఉందని, సమస్యలు ఏవైనా ఉంటే తన దృష్టికి తీసుకునివస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో ఉద్యోగులు తనకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. గిద్దలూరు అసోషి యేషన్ ఆధ్వర్యంలో కాంప్లెక్సు నిర్మించడం అభినందనీయ మని ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి అన్నారు. కార్యక్రమంలో సబ్క లెక్టర్ రాహుల్ మీనా, రాష్ట్ర అధ్యక్షులు బండి శ్రీనివాస రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవి శివారెడ్డి, మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన అవసరం

విశాలాంధ్ర - నిజాంపట్నం : స్థిరమైన, భద్ర మైన, సముచి తమైన ఆర్థిక సేవలు పొందేం దుకు ఆర్థిక అక్షరాస్యతపై ప్రతి ఒక్కరిలో అవగాహన ఎంతో అవసరమని నిజాంపట్నం ఎస్బీఐ మేనేజర్ బి.రవీంద్ర కుమార్, యూనియన్ బ్యాంక్ మేనేజర్ జీవీ ఉదయ శంకర్ అన్నారు. మండల కేంద్రమైన నిజాం పట్నంలో ఆర్బీఐ సహకారంతో యూనియన్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో అవార్డు స్వచ్ఛంద సంస్థ నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత కేంద్రంను సోమవారం వారు ప్రారంభించి మాట్లాడారు. ఆధునిక సాంకేతికతతో బ్యాంకింగ్ రంగం సేవలో ఇటీవల కాలంలో పెనుమార్పులు చోటు చేసుకుంటున్నాయన్నారు. ఏటీఎంలు,క్రెడిట్,డెబిట్ కార్డులు ఇంటర్ నెట్ బ్యాంకింగ్ వంటి ఎన్నో అందుబాటులోకి వచ్చాయన్నారు. ఆన్లైన్ మోసాలు పెరుగుతున్నాయని, బ్యాంక్ కస్టమర్స్ ఎవరూ తమ ఓటీపీ ఏటిఎం పిన్,పాస్‌వర్డ్ ఎవరికీ చెప్పకూడదని సూచించారు. కేంద్ర ప్రభుత్వం కల్పిస్తున్న ప్రధానమంత్రి జీవన్ జ్యోతి,సురక్ష యోజన స్కీమ్స్ ద్వారా అతి తక్కువ ఇన్సూరెన్స్ ప్రీమియంతో రూ. 2 లక్షల వరకు జీవిత భీమా,ప్రమాద బీమా పొందవచ్చనీ, సుకన్య సమృద్ధి స్కీమ్ ద్వారా ఆడపిల్లలకు ఆర్థిక భరోసా కలుగుతుందని వివరించారు. జీడీసీసీ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ వై.డి.వి రామకృష్ణ, సీసీ శేషవతారం,సీఎఫ్ఎల్ కౌన్సిలర్లు రాయిన రాజా శివశంకర్ బాబు,గద్దె జీవన్ బాబు,డ్వాక్రా వివోఏలు,బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

నారాయణస్వామి హుండీ ఆదాయం రూ.22.3లక్షలు

విశాలాంధ్ర-సీఎస్‌పు రం : జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానంలో దేవస్థానం హుండీ ఆదాయం రూ. 22,30,423 వచ్చినట్లు ఆలయ దేవస్థానం ఈఓ. నరసింహబాబు తెలిపారు. సోమవారం దేవస్థానం ఆవరణంలో చదలవాడ గ్రూపు దేవస్థానంల పర్యవేక్షణ అధికారి అనిల్‌కుమార్, దేవస్థానం చైర్మన్ కొమ్మినేని చిన ఆదినారాయణ సమక్షంలో హుండీ లెక్కింపు కార్యక్రమం జరిగింది. ఈ లెక్కింపు గత ఏడాది 27.09.2023 నుంచి 26.02.2024 వరకు అనగా 152 రోజులకు గాను హుండీ ద్వారా మొత్తం రూ.22,30,423 వచ్చినట్లు ఈఓ. నరసింహబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమ్మినేని వెంకటరావు, ముడిమాల నారాయణరెడ్డి, పాలపర్తి నారాయణరావు, దేవస్థానం అర్చకులు మహంకాళి ప్రసాదశర్మ, ఆలయ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.